ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ శనివారం | 25 అక్టోబర్ 2025 | ■ 14 పేజీలు

# బతుకులు బుగ్గి

19 మంది సజీవ దహనం

ఏపీలోని కర్నూలులో ఘోర ప్రమాదం

13



- హైదరాబాద్ నుంచి ఇద్దరు డ్రైవర్లు సహా 41 మందితో బయల్దేరిన బస్సు
- బెంగళూరు వెళ్తుండగా బైక్ ఢీకొని బస్సులో మంటలు
- డోర్లు తెరవకుండా పరారైన ఇద్దరు డ్రైవర్లు
- అగ్నికీలల్లో 19 మంది ప్రయాణికులు సజీవ దహనం
- పలువురి గాయాలు.. వారిని ఆస్పత్రికి తరలించిన పోలీసులు
- డీఎన్ఏ పరీక్షల ఆధారంగా మృతదేహాల అప్పగింతకు చర్యలు

Special story

# అవసరంలేని మందులు..

# అర్హతలేని వైద్యం..!

12



■ గ్రామాల్లో ఆర్ఎంపీల ఇష్టారాజ్యం ■ అశాస్త్రీయ వైద్యంతో ప్రాణాలు హరీ

■ గ్రామాల్లో డాక్టర్లుగా చెలామణి అవుతున్న పీఎంపీలు, ఆర్ఎంపీలు

■ ధనార్జనే ధ్యేయంగా రోగుల ప్రాణాలతో చెలగాటం

■ రోగులకు ఎక్కువ డోసు మందులిస్తూ ప్రాణాలను హరిస్తున్న వైనం

■ ధనార్జనే ధ్యేయంగా విచ్చల విడిగా యాంటి బయాటిక్స్, స్టెరాయిడ్స్

■ ఉమ్మడి జిల్లాలో ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు వైద్యులు

■ అడ్డగోలుగా ఆసుపత్రులకు అనుమతులు జారీ

■ వ్యాపార కేంద్రాలుగా మారిన ఆర్ఎంపీ డాక్టర్ల వైద్యశాలలు

**ఉమ్మడి జిల్లాలో వైద్యం విచ్చలవిడిగా మారింది. అర్హతలు లేకున్నా వైద్య చికిత్సలు చేయడం ఇక్కడ పరిపాటిగా మారింది. తెలిసీ తెలియని వైద్యం చేస్తూ స్థానిక డాక్టర్లు రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం అనుమానాలకు దారి తీస్తోంది. ఎంబీబీఎస్ అర్హతలతో ఏకంగా మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులు నడిపేవారు కొందరైతే...తాను చదువుకున్న డిగ్రీని కాదని, మరో విభాగంలో చికిత్స అందిస్తున్న వారు మరికొందరు ఉన్నారు.** ఆర్ఎంపీలు, పీఎంపీలు మోతాదుకు మించి రోగులకు మందులు ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. రోగి త్వరగా కోలుకోవడానికి చికిత్స పద్ధతులకు విరుద్ధంగా ఓవర్ డోస్ ఇస్తున్నారు.. యాంటీబయాటిక్స్‌తో పాట ఏకంగా స్టెరాయిడ్స్ ఇస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో మూత్ర పిండాలు, ఊపిరితిత్తుల సమస్యలు ఎదురవుతున్నాయని, ఇటీవల కాలంలో ఈ తరహా వ్యాధి గ్రస్థుల సంఖ్య పెరుగుతున్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు.. ఈ వ్యవహారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.. ప్రాథమిక చికిత్స కేంద్రాలుగా ఉండాల్సిన చోట బెడ్లు, మెడికల్ ల్యాబ్‌లతో పాటు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసుకొని గ్రామీణ ప్రాంతాల్లో వారి వ్యాపారాన్ని మూడు పూవులు.. ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

2



## పోలీసుల త్యాగాలు చిరస్మరనీయం

■ ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ■ 5-కే రన్ సక్సెస్ ■ త్వరలో హాఫ్ మారథాన్

**శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలు చిరస్మరనీయమని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.** అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆదిలాబాద్‌లోని స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి 5కే రన్ కార్యక్రమాన్ని ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్‌లో దాదాపు 1500 మంది పాల్గొన్నారు. కలెక్టరేట్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌక్, వినాయక చౌక్, నేతాజీ చౌక్, అంబేదర్ చౌక్ గుండా 5కేరన్ ఉత్సాంగా కొనసాగింది.

## పోలీసుల హైఅలర్ట్

మావోయిస్టు అక్రమ కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా మావోయిస్టు పార్టీ భారత్ బంద్‌కు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో రామగుండం కమీషనరేట్ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు తెలం గాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు.



14



## నాణ్యమైన పత్తికి మద్దతు ధర

■ నాణ్యమైన పత్తి మద్దతు ధర రూ. 8,110

■ నాణ్యమైన పత్తి తీసుకురావాలి కలెక్టర్..

■ కపాస్ కిసాన్ యాప్‌లో ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

■ ఆదిలాబాద్‌లో సీసీఐ పత్తి కొనుగోళ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ జిల్లాలో పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా రైతు సంఘాల నాయకులు, మార్కెటింగ్, వ్యవసాయశాఖ అధికారులతో కలిసి కొనుగోళ్లను ప్రారంభించారు.** ఈ ఏడాది నుంచి కపాస్ కిసాన్ యాప్ ద్వారా పంట కొనుగోలు చేస్తుండడంతో ఎంపిక చేసిన రైతుల వద్ద నుంచి స్లాట్ బుకింగ్ విధానంలో పంటను కొనుగోలు చేశారు. ఈ నెల 27 నుంచి రైతులందరి నుంచి పత్తిని కొనుగోలు చేస్తామని కలెక్టర్ తెలిపారు.



## అయ్యో తల్లి ఎంత ఘోరానికి పాల్పడ్డావ్

■ మానసిక వేదనతో పదకొండు నెలల కుమార్తెతో సహా బావిలో దూకి ఆత్మహత్య

■ జన్నారం మండలం రేండ్లగూడలో విషాదం

## ఉమ్మడి జిల్లాలో దంచికొట్టిన వాన

■ తడిసి ముద్దయిన సోయా, మొక్క జొన్న

■ కుభీర్ మండలంలో రైతులను ముంచిన వాన

■ భారీ వర్షానికి కొట్టుకుపోయిన సోయా..



# అడవి పందుల బెడద.. అన్నదాతకు వ్యథ

- రాత్రి వేళల్లో చేలల్లోకి చొరబడి బీభత్సం
- పందుల దాడితో తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- ప్రభుత్వం పరిహారం అందించాలని వినతి..

**ఆసిఫాబాద్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

అన్నదాతల ను అడవి పందులు నట్టేటా ముంచుతున్నాయి. పత్తి, వరి, మొక్కజొన్న పంటలను నాశనం చేస్తుండడంతో రైతు బతుకు గాలిలో దీపంలా మారింది. గత కొన్నేళ్లుగా అడవి పందుల దాడిలో పంటలు నష్టపోయి నష్టపరిహారం అందక అవస్థలు పడుతున్నారు. అతి వృష్టి, అనావృష్టి కారణంగా సత మతమైన అన్నదా తలు ప్రస్తుతం చేతికి వచ్చిన పంటలను కాపాడుకు నేందుకు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు చేతికంది అమ్ముకునే దాకా రైతులకు ఇబ్బందులే. ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలు, చీడపీడలతో పంటల దిగు బడులపై ప్రభావం చూపుతుండగా, పంటలు చేతికొచ్చే సమయంలో అధిక వర్షాలు కురవడంతో ఆపసోపాలు పడుతున్న అన్నదాతకు అడవి పందుల రూపంలో మరో ఎదురు దెబ్బ ఎదురవుతోంది. రైతులు సాగు చేసిన పత్తి, కంది, వరి పంటలకు అవి చేస్తున్న నష్టం అంతా ఇంతా కాదు. సాగు చేసిన పంటలను రక్షించు కునేందుకు రైతులు ఎన్నో పాట్లు పడుతున్నారు. ఆరుగాలం శ్రమించి కోటి ఆశలతో సాగుకు శ్రీకారం చుట్టిన రైతన్నలకు అడవి పందుల రూపంలో బెడద తప్పడం లేదు. ముఖ్యంగా సిర్పూర్ నియోజకవర్గం లోని బెజ్జూరు, చింతలమానేపల్లి, పెంచికలపేట, సిర్పూర్(టి) మండలాల్లోనే పందుల బెడద ఎక్కువగా ఉంది. రైతులు సాగు చేసిన పత్తి పంటలను పూర్తిగా ధ్వంసం చేస్తున్నాయి. ప్రస్తుతం పత్తి కాత, పూత కాలం కావడంతో పంట చేలల్లో అడవి పందులు గుంపులుగా వెళ్లి పంటలను నాశనం చేస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 3.50లక్షల ఎకరాల్లో పత్తి, 56వేల ఎకరాల్లో వరి, మరో ఇరవై ఎకరాల్లో ఇతర పంటలు సాగవుతున్నాయి.

### పంటలకు రక్షణ ఎలా..

పంటల సాగుకు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వ్యవసాయం చేస్తున్నా ప్రకృతి వైపరిత్యాల కారణంగా పంటల దిగుబడి రాక అప్పుల్లో మునుగుతుండగా మరోవైపు అడవి పందుల బెడదతో ఉన్న పంట కాస్తా చేతికి రాకుండా పోతుండడంతో అప్పులే మిగులు తున్నాయని వాపోతున్నారు. పత్తి కాయలు, పూతను పందులు పూర్తిగా తిని ధ్వంసం చేస్తుండటంతో కాత సమయంలోనే పంటలకు నష్టం సంభవిస్తుండటంతో సాగు కోసం పెట్టిన ఖర్చులు కూడా రాని పరిస్థితులు ఉన్నాయని రైతులు ఆవేదన చెందుతు న్నారు. ఇప్పటికే పంటలను రక్షించుకునేందుకు చేల చుట్టూ చీరలతో రక్షణ వలయం ఏర్పాటు చేస్తున్నారు. కానీ వాటి నుంచి పంటలను రక్షించుకోలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఈ సమస్య ఎక్కువగా అటవీ సమీప ప్రాంత చేలల్లో అడవి పందుల బెడదతో పంటలకు నష్టం జరుగుతోంది.

### అటవీ ప్రాంత గ్రామాల్లో..

జిల్లాలోని అటవీ ప్రాంత గ్రామాల పంట చేలల్లో అ డవి పందుల కారణంగా ఏటా పంటలకు నష్టం జరు గుతున్నా అటవీ శాఖ ఎలాంటి సాయం అందించడం లేదు. గత దశాబ్ద కాలంగా ఈ సమస్య అధికంగా ఉంది. అయితే అడవి పందుల బెడద కారణంగా పంటలకు నష్టం జరుగుతున్నా నష్టపరిహారం మాత్రం ఏమాత్రం అందడం లేదు. అడవి పందుల నుంచి పంటలను రక్షించుకునేందుకు రైతులు రాత్రి, పగలు తేడా లేకుండా పంట చేలల్లోనే కాపలా ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయని చెబుతున్నారు.

ఒక్కోసారి పందులు గుంపులుగా వచ్చిన సమయంలో దాడి చేస్తాయనే భయంతో ఏం చేయలేకపోతున్నామని తెలుపుతు న్నారు. గత ప్రభుత్వ హయాంలో పంటలను ధ్వంసం చేస్తున్న అడవి పందులను చంపేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. కానీ షరతులు ఉండడంతో వాటిని అటవీ శాఖ కూడా ఏం చేయలేకపోతోంది. ఇప్పటికే పలు గ్రామాల్లో వందలాది ఎకరాల్లో పత్తి, వరి పంటలను పూర్తిగా ధ్వంసం కావడంతో కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చేలా లేవని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నో ఏళ్లుగా పంటలకు నష్టం సంభవిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. జిల్లాలో ఏటా వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లుతున్నా ప్రభుత్వం 10శా తం రైతులకు కూడా సరిగా పరిహారం అందించడం లేదని రైతులు వాపోతున్నారు. పంట నష్టం జరిగిన మూడు రోజుల్లోపు స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. సంబంధిత వ్యవస య అధికారులకు సమాచారం ఇవ్వాలి. సర్వే చేసిన తర్వాత ఎంతమేరకు నష్టం వాటిల్లిం దో పంచనామా నిర్వహించి వివరాలు నమోదు చేసుకుంటారు. నష్టాన్ని బట్టి పరిహారం అందజేస్తారు. కొన్నేళ్లుగా దరఖాస్తులకే పరిమితమైనా పంట నష్ట పరిహారం అందడం లేదు. అధికారులు పంటలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





# దరఖాస్తుదారుల ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలి



### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా

**ఆదిలాబాద్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

దరఖాస్తుదారుల ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఆదిలాబాద్ పట్టణ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ రికార్డులను పరిశీలించి, దరఖాస్తుల స్వీకరణ నుండి ధృవీకరణ పత్రాల జారీ వరకు జరుగుతున్న విధానాన్ని సమీక్షించారు. ప్రజలు సమయానుసారంగా సేవలు పొందేలా తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే కుల, ఆదాయ, నివాస తదితర ధృవీకరణ పత్రాల దరఖాస్తులను ఆలస్యం చేయకుండా ప్రాధాన్యతతో పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేసి, నిజనిర్ధారణ అనంతరం ధృవపత్రాలను తక్షణమే జారీ చేయాలని ఆదేశించారు. అలాగే భూభారతి దరఖాస్తుల నిర్వహణలో ఖచ్చితత్వం పాటించాల్సిందిగా, ఇన్‌వర్డ్, అవుట్‌వర్డ్ రిజిస్టర్లను ప్రతిరోజూ సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. కార్యాలయంలో సమాయపాలన పాటిస్తూ, పారదర్శకతతో పనిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా 5కే రన్

### 5కే రన్‌ను ప్రారంభించిన ఎస్పీ మహాజన్

**ఆదిలాబాద్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

పోలీసు అమరవీరుల దినో త్సవ సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన 5-కే రన్‌కు విశేష స్పందన లభించిందని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి ఐదు కిలోమీటర్ల పరుగు కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. స్టేడియం నుండి ప్రారంభమైన రన్ పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా సాగింది. జిల్లా ఎస్పీ స్వయంగా ఐదు కిలోమీటర్ల పరుగును పూర్తి చేసి సిబ్బందికి, యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత ప్రశాంత జిల్లాకు కార ణం ఒకప్పటి పోలీసు ప్రాణ త్యాగాల ఫలితమే అని, వారి జ్ఞాపకార్థం, వారి త్యాగాలను స్మరిస్తూ వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి సురేందర్‌రావు, డీఎస్పీలు శ్రీనివాస్, జీవన్ రెడ్డి, ఇంద్రవర్ధన్, హాసీబుల్ల, పట్టణ సిఐలు, ఎస్ఐలు, యువత, స్పోర్ట్స్ పాఠశాల విద్యార్థిను పాల్గొన్నారు.



## పశువులు రోడ్డుపై వదిలితే కఠిన చర్యలు

**కౌటాల, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

పశువులు రోడ్లపై వదిలితే కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామాల్లో దండోరా వేస్తున్నారు. గురువారం రాత్రి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో పోలీస్, గ్రామపంచాయతీ అధికారులు ఆధ్వర్యంలో వినూత్నంగా దండోరవేస్తున్నారు. కౌటాల మండల కేంద్రంలో పశువులను వదిలితే బంజరు దొడ్డిలో వేయించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పశువులు రోడ్లపై ఉండకుండా యజమానులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పశువులు నిత్యం రోడ్లపై ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్సై చంద్రశేఖర్ అన్నారు.

## సుంపుటం గ్రామంలో గుడుంబా మద్యపానం నిషేధం

**వేమనపల్లి, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం సుంపుటం గ్రామంలో ఈరోజు నుండి మద్యపానం, గుడుంబా పూర్తిగా నిషేధిస్తున్నట్లు స్వచ్ఛందంగా గ్రామ ప్రజలందరూ ఏకగ్రీవంగా గ్రామ వేదిక తీర్మానం చేసి ప్రతిజ్ఞ చేశారు. వారు మాట్లాడుతూ.. మా గ్రామంలో ఇకపైన గుడుంబా, మద్యపానం ఎవరైనా అమ్మిన, తయారు చేసిన, గ్రామంలో ఎవరైనా తాగిన గ్రామ వేదిక తీర్మానం మేరకు ఈ నిబంధన ఉల్లంఘించిన వారికి యాభై వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు గుడుంబా, మద్యపానం నిషేధిత గ్రామంగా మేము ప్రకటించుకుంటున్నాం. మీరు సహకరించాలని గ్రామస్తులంతా ఏకమై గ్రామంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో పురుషులు, మహిళలు, యువత గ్రామ ప్రజలు సమిష్టి నిర్ణయం తీసుకొని గ్రామస్తుల అందరికి సమక్షంలో ప్రతిజ్ఞ చేశామని గ్రామంలో ఎవరైనా గుడుంబా, బెల్టు షాపులు వారు మద్యం తీసుకువచ్చి అమ్మిన, రవాణా చేసే వ్యక్తులను గ్రామస్తులంతా ఏకమై స్వచ్ఛందంగా వారిని పట్టుకొని పోలీస్ శాఖకు అప్పగిస్తామని తమ గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండి ఆర్థికంగా ఎదగాలని స్వచ్ఛందంగా గ్రామ వేదిక ద్వారా తీర్మానం చేసుకున్నామన్నారు.



## బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విలాస్‌కు సన్మానం

**సారంగాపూర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన కర్పే విలాస్ ను మండలంలోని జామ్ గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మీరు మరెన్నో పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ భాశెట్టి ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ అభ్యర్థి నలిమేలా రాము, వార్డ్ మెంబర్ రమణ బీజేపీ సీనియర్ నాయకులు ఆడెపు మహేందర్, భుజంగం గ్రామ అభివృద్ధి కమిటి అధ్యక్షులు గడ్డల అశోక్ తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం

**బెజ్జూర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయాలనీ. ఆర్థికంగా లేని వారికీ మహిళా సంగంలో అర్హులున్న సభ్యులకు ఐకెపి ద్వారా లోన్స్ ఇప్పించడం జరుగుతుందని అన్నారు. మండలంలో ఎవరైతే ఇండ్లు నిర్మాణం మొదలు పెట్టలేదో వారు తొందరగా మొదలు పెట్టాలని అన్నారు. బిల్లులు పడని వాటి గురించి మాట్లాడుతు మండలం సాంకేతిక సమస్యలతో డబ్బులు ఇంకా పడలేదు రెండు రోజుల్లో లబ్ధిదారుల ఖాతాలకు వస్తాయి అని లబ్ధిదారులకు తెలిపారు. కార్యక్రమంలో లబ్ధిదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, హౌసింగ్ ఏఈ సోహెల్, ఏపీవో రాజన్న, ఏపిఎం మోహనదాస్, గ్రామ కార్యదర్శి వైకుంఠం, ఐకెపి సీసీ తదితరులు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించిన మున్సిపల్ కార్మికులు



**కాగజ్‌నగర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు విధులు బహిష్కరించి ధర్నా నిర్వహించారు. ఈఎస్ఐ కి వెళ్లి వైద్యం చేయమని చెప్తే మీ డబ్బులు చెల్లించలేదు కావున వైద్యం చేయము అని అన్నారని తెలిపారు. మున్సిపల్ కార్మికుల ఇద్దరి ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరంగా ఉంది ఇద్దరి కాల్ తొలగిస్తే తప్ప వాళ్ళు బతికే పరిస్థితి లేదు ఈఎస్ఐ డబ్బులు చెల్లించి ఈఎస్ఐ ద్వారా ట్రీట్మెంట్ చేపించాలని నిరసన తెలియజేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు విధులు బహిష్కరించి ధర్నా చేశారు. ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

**కోటపల్లి, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

కోటపల్లి మండలంలోని కొండంపేట, నాగంపేట, ఏసన్వాయి, ఏడగట్ట, పిన్నారం గ్రామాలలో అడవి పందుల దాడితో పత్తి పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని శుక్రవారం అటవీ శాఖ అధికారి లావణ్యకు వినతిపత్రం అందజేశారు. అధికారులు వెంటనే స్పందించి పంట నష్టం పరిశీలించి తగిన పరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.




# విద్యుత్ ఫిర్యాదుల వేదికలో సమస్యలపై వినతి

**ముథోల్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల బిజెపి నాయకులు తాటివార్ రమేష్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార సమస్య వేదిక తెలంగాణ ఉత్తర విద్యుత్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణకు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. భైంసా మండలంలోని దెగాం సబ్ స్టేషన్ లో నిర్వహించిన విద్యుత్ పిర్యాదు విభాగం లో ముథోల్ లో నెలకొన్న విద్యుత్ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముథోల్‌లోని కోలిగల్లి, ధనగర్‌గల్లి కూడల్లో కొన్ని యేళ్ళుగా అస్తవ్యస్తంగా ఉన్న



విద్యుత్ లైన్ వల్ల విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ముఖ్యంగా పండుగ సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని వారు పేర్కొన్నారు. ముథోల్ గ్రామంలో ఏచిన్న విద్యుత్ సమస్య ఉన్నా మిగతా ఏరియాలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. గత కొన్నేళ్లుగా ఉన్న ఇనుప స్తంభాలను తొలగించాలని అన్నారు. అదేవిధంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ లైన్‌లో ఇండ్ల పైనుండి ఉన్నాయని ఎంతో ప్రమాద భరితంగా దర్శనమిస్తున్నాయని వారు పేర్కొన్నారు. పలు కాలనీలో అవసరం ఉన్న చోట కొత్త స్థంబాలు ఏర్పాటు ఏర్పాటు చేయాలన్నారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ ఉప సర్పంచ్ మోహన్ యాదవ్, నాయకులు జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌డీ పట్టా అందుకున్న మధుకర్

**జన్నారం, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన బొంతల మధుకర్ వ్యవసాయ అంశంలో పీహెచ్‌డీ పట్టా సాధించారు. పంటపై వివిధ నీటిపారుదల పద్ధతులు, డ్రోన్తో మందుల పిచికారి, కలుపు నియంత్రణ, తదితర అంశాలపై ఆయన పరిశోధన చేశారు. దీంతో శుక్రవారం యూనివర్సిటీలో ప్రొఫెసర్ డాక్టర్ వి.రాములు చేతుల మీదగా బొంతల మధుకర్ పీహెచ్డ్ పట్టాను అందుకున్నారు. దీంతో మధుకర్ను అందరూ అభినందించారు.





### వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

#### ఇంటర్మీడియట్ అధికారి

**నార్నూర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు మూడు నెలలు మాత్రమే సమయం ఉండడంతో విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఇంటర్మీడియట్ జిల్లా మాధ్యమిక విద్యాధికారి గణేష్ కుమార్ జాదవ్ అధ్యాపకులకు సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తగ్గడానికి గల కారణాలపై అధ్యాపకులను నిలదీశారు. కళాశాలకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు తక్కువ సమయం ఉన్నందున కష్టపడి చదువుకోవాలని, వంద ఉత్తీర్ణత సాధించి కళాశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. రాకపోకలకు ఇబ్బంది కలగకుండా జిల్లా కలెక్టర్, ఆర్టీసీ డీఎంతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించే ప్రయత్నం చేస్తానన్నారు. అనంతరం అధ్యాపకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థులు గైర్హాజరు కాకుండా విధిగా కళాశాలకు వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మురళి, ప్రిన్సిపాల్ వెంకటకేశవులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలాజీ కాంబ్లే, అధ్యాపకులు ఉదయ్ కుమార్, నరేష్, సుజాత, రచన, అజయ్ కుమార్, వరుణ్ రెడ్డి, విద్యార్థులు ఉన్నారు.

## ప్రజలకు మరింత చేరువలో యూనియన్ బ్యాంక్ సేవలు



**మందమర్రి, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండలం గద్దెరాగడి ప్రాంతంలో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ కార్యాలయాన్ని సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ (ఎ.జి.ఎం.) రాధాకృష్ణ, లీడ్ డిస్టిక్ మేనేజర్ తిరుపతి, శాఖ మేనేజర్ సంజీవ్ తలకోటి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గద్దెరాగడి శాఖ కార్యాలయాన్ని ప్రారంభించడం ద్వారా ప్రజలకు, బ్యాంకు వినియోగదారులకు బ్యాంకు సేవలను మరింత అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పొదుపు, బీమా, పెన్షన్, పెట్టుబడులు ఇతర అనేక అంశాలలో ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని, ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని తెలిపారు. శాఖ కార్యాలయం అభివృద్ధికి బ్యాంక్ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తద్వారా జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

### ఎంసీపీఐ (యూ) సబ్ కలెక్టర్‌కు వినతి



**బెల్లంపల్లి, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మండలంలో జరుగుతోన్న భూ కబ్జాలకు పాల్పడుతున్న కబ్జాదారులపై పీడీ యాక్ట్ నమోదు, భూములను కాపాడాలని ఎంసీపీ (యూ)ప్రతినిధులు డిమాండ్ చేశారు. శుక్రవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కు వినతిపత్రం అందచేశారు. ప్రభుత్వ భూములను కాపాడాలని, అద్దె భవనాలలో కొనసాగిస్తున్న ప్రభుత్వ ఆఫీసులకు పక్క భవనాలు నిర్మించాలని సిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ కోరారు. బెల్లంపల్లిలో కబ్జారాయులకు అడ్డు అదుపూ లేకుండా పోయిందన్నారు. కబ్జాదారులు స్మశాన వాటికలు కూడా వదలడం లేదన్నారు. సింగరేణి భూములు, కబ్జాలు చేస్తున్న కూడా అధికారులు చూస్తూ ఉండటం పై మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జా కోరల నుండి ప్రభుత్వ స్థలాలు కాపాడాలని కోరారు. కబ్జా స్థలాలలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి రాహుల్, మేకల సన్నీ, పాల్గొన్నారు.

## మెగాజాబ్ మేళాకు ఏర్పాట్లు

**బెల్లంపల్లి, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసి నెంబర్ టు గ్రౌండ్‌లో 26న నిర్వహించనున్న మెగా జాబ్ మేళా కోసం సింగరేణి ఏరియా అధికారులు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నారు. సుమారు నాలుగు నుంచి ఐదు వేల మంది నిరుద్యోగ అభ్యర్థులు ఈ మేళాకు హాజరయ్యే అవకాశాలు ఉండడంతో వారికి తాగునీరు, భోజన ఏర్పాట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఏఎంసి నెంబర్ 2 మైదానాన్ని శుభ్రం చేయించారు. చిల్డ్రన్స్ పార్కును కూడా అభ్యర్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. సింగరేణి యాజమాన్యం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న మెగాజాబ్ మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని మందమర్రి జిఎం ఎన్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏరియా అధికారులు పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతున్నారు. ఇందులో భాగంగానే బెల్లంపల్లిలో జాబ్ మేళా నిర్వహించనున్న ఏఎంసి నెంబర్ 2 గ్రౌండ్ ను పలుసార్లు సందర్శించి నిరుద్యోగ అభ్యర్థులకు అవగాహన కల్పించేలా గోడ ప్రతులను ఆవిష్కరించారు.

# అయ్యో తల్లి.. ఎంత ఘోరానికి పాల్పడ్డావ్

## మానసిక వేదనతో పదకొండు నెలల కుమార్తెతో సహా బావిలో దూకి ఆత్మహత్య



జన్నారం, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం) మానసిక వేదనతో కన్న బిడ్డతో సహా తల్లి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రేండ్లగూడ గ్రామంలో చోటు చేసుకుంది. జన్నారం ఎస్సై గొల్లపెల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం.. జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన చెటుపల్లి శ్రవణ్, జగిత్యాల జిల్లా సారంగపూర్ చెందిన స్పందన (24)తో నాలుగేళ్ల క్రితం వివాహం అయింది. వారికి ఇద్దరు కూతుర్లు సంతానం. చిన్న కూతురు జన్మించిన నుంచి ఇద్దరూ ఆడపిల్లలు పుట్టారని మానసికంగా కుంగిపోయింది. ఈ క్రమంలో పలుమార్లు తాను చనిపోతానని చెప్పేది. గత ఆరు నెలలుగా ఎప్పుడు మానసికంగా ఆలోచించేది. శుక్రవారం చిన్న కూతురు వేధశ్రీ(9నెలలు) అన్నం తినిపించు కుంటూ ఉంది. పాపతో పాటుగా వ్యవసాయ బావి వద్దకు వెళ్లి దూకింది. గంట పాటు స్పందన కనిపించకపోయే సరికి పరిసరాలు వెతికారు. అనుమానంతో బావిలో చూడగా మృత దేహమై కనిపించింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై అనూష సంఘటన స్థలానికి



చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. మృతురాలి మృతురాలి తల్లి భూదారపు ఈశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులుంటే ఫోన్ చేయండి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం) జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సన్న, దొడ్డు రకాలకు వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా టార్పాలిన్లు, సంచులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. రైతులకు ఏవైనా సమస్యలుంటే 91829 58858కు ఫోన్ చేయవచ్చని తెలిపారు.

## ఇచ్చోడలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం



ఇచ్చోడ, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం) ఇచ్చోడ ఎస్సీ కాలనీలో సీహెచ్ డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే, డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కాలనీవాసులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇళ్ల వద్ద చెత్త నిలువలు ఉండరాదని, పనికిరాని వస్తువులు, పాడైపోయిన వస్తువులు ఉంచరాదని అన్నారు.

## శిశిధర్ ఖానాపూర్‌లో విద్యార్థులకు వైద్య పరీక్షలు



ఖానాపూర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం) ఆదిలాబాద్ రూరల్ మండలంలోని శిశిధర్ ఖానాపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో డా.ఆశా కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శేషరావు, ఆకాంక్ష, సత్యవతి, భగవాన్, శైలజ, తదితరులు ఉన్నారు.

## శిథిలావస్థకు చేరిన నీటి ట్యాంక్ తొలగించాలి

బెల్లంపల్లి, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం) బెల్లంపల్లి 29వ వార్డులో నిరుపయోగంగా ఉన్న మంచి నీటి ట్యాంకును తొలగించాలని జేపీసీ నాయకులు కోరారు. శుక్రవారం సబ్ కలెక్టర్ మనోజ్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న నీటి ట్యాంకు శిథిలావస్థకు చేరిందన్నారు. శిథిలావస్థకు చేరిన నీటి ట్యాంకు వలన ప్రమాదం చోటుచేసుకునే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే నీటి ట్యాంకును తొలగించాలని కోరారు.


# బాసర ప్రభుత్వ పాఠశాలలో కీచక ఉపాధ్యాయుడు



ముథోల్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం) ఉపాధ్యాయుడు దిగజారి ప్రవర్తించాడు. విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. విషయం తల్లిదండ్రులకు తెలియడం, అధికారులు పట్టించుకోకపోవడంతో బాధితురాలి తల్లిదండ్రులు బాసర ప్రభుత్వ పాఠశాల వద్దకు చేరుకొని కీచక ఉపాధ్యాయుడు మూర్తాజ్ అలీ ను నిలదీసి ఆందోళన చేశారు. ఈఘటన జరిగి దాదాపు వారం గడుస్తున్న సంఘటనకు సంబంధించిన విషయాలను అధికారులు బయటకు పొక్కనీయకుండ జాగ్రత్త పడ్డారు. తీర తెలిసే సరికి దీపావళి సెలవులు ఉండటంతో విచారణ ఆలస్యం అయిందని మీడియాకు వివరణ ఇచ్చారు. ఐతే విద్యార్థినీల తల్లిదండ్రులు పాఠశాల వద్ద హంగామా చేయడంతో శుక్రవారం రెండు టీమ్‌లను సంబంధిత పాఠశాలకు పంపి విచారణ జరుపుతున్నామని మండల విద్యాశాఖ అధికారి మైసాజీ తెలిపారు. ఏంఈఓ మైసాజీ తను స్వయంగా ప్రధానోపాధ్యాయుడిగా ఉన్న పాఠశాలలో ఇలాంటి ఘటనలు జరుగుతుంటే ఇంకా మిగతా పాఠశాలలో పరిస్థితి ఏంటో అని విద్యార్థుల తల్లిదండ్రులు నిట్టూరుస్తున్నారు. సంబంధిత కీచక ఉపాధ్యాయుడి పై విద్యాశాఖ అధికారులు ఏవిధంగా చర్యలు తీసుకుంటారు చూడాలి ఇదిలా ఉంటే తనపై కక్ష సాధింపు చర్యగా కుట్టబడు తున్నారని ఉపాధ్యాయుడు తెలుపుతున్నారు.

## కుభీర్‌లో దంచి కొట్టిన వాన

# తడిసి ముద్దయిన సోయా, మొక్కజొన్న



కుభీర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం) కుభీర్ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. చేతికొచ్చిన పంట తడిసిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోతలు వేసి రోడ్లపై, పంట చేలల్లో ఆరబోసుకున్న సోయా, మొక్కజొన్న పంటలు తడిసి ముద్దయ్యాయి. అరగంటసేపు భారీగా కురిసిన వర్షం రైతులకు కన్నీళ్లను తెచ్చిపెట్టాయి. ప్రభుత్వం సోయా పంట చేతికి వచ్చి సుమారు 20 రోజులు గడుస్తున్నప్పటికీ సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ జాప్యం వల్లే ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆరోపించారు. దిగుబడులు తగ్గిపోయినప్పటికీ ఉన్న పంటలు మద్దతు ధరకు అమ్ముకోవాలన్నా కొనుగోలు కేంద్రాలను ఇప్పటికీ తెరవకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టాన్ని ఎవరు పూరిస్తారని, ప్రభుత్వం ఇంత జరుగుతున్న రైతుల పట్ల వివక్ష చూపడం బాధాకరమని ఆరోపించారు. గత 45 రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలు తీవ్రంగా దెబ్బతిని పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయిన రైతులకు ఇప్పటికీ ఎలాంటి సహాయం అందకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్రలో హెక్టారుకు రూ.9వేలు చొప్పున ప్రభుత్వం పంట నష్టపరిహారం అందిస్తుండగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తడిసిన ధాన్యం, సోయా తో పాటు మొక్కజొన్న, పత్తి పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని నిరసన

### తాండూర్‌లో భారీ ర్యాలీ

తాండూర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం) ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తాండూరు మండల ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ యజమానులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పెరిగిన డీజిల్, డ్రైవర్ వేతనాలను చెల్లిస్తూ ఫైనాన్సు కిస్తీలు కడుతూ తాండూర్ మండలంలో ఇసుక రవాణా చేస్తు జీవిస్తున్నామని తెలిపారు. నెలలో కేవలం 8 నుంచి 10 ట్రిప్పులు కొడుతూ చాలీచాలని ఆదాయంతో ట్రాక్టర్లను నడిపిస్తున్నామన్నారు. ఇటీవల తెలంగాణా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు తాము నెన్నెల మండలం ఖర్జి వాగు నుంచి తాండూర్ మండలానికి ఇసుక రవాణా చేసున్నామని వివరించారు. తాండూర్ మండలానికి చెందిన కొందరు నాయకులు తమ స్వార్థం కోసం ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రెబ్బెన మండలానికి చెందిన ఇసుకను తెప్పిస్తు కిరాయి, వేతనం తక్కువగా ఇస్తున్నారని ఆరోపించారు. దీంతో ట్రాక్టర్ యజమానులకు జీవనోపాధి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు సరఫరా చేసున్న కిరాయిని తాండూర్ మండల ప్రజల కోసము మరికొంత తగ్గించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. తాండూరు మండలానికి ఇసుకను తీసుకురావడానికి తమకు అనుమతి ఇవ్వాలని కోరారు. రెబ్బెన మండలానికి చెందిన ట్రాక్టర్లను తాండూర్ మండలములోకి రాకుండా చేయాలని కోరారు. కార్యక్రమంలో తాండూర్ మండలం ట్రాక్టర్ యజమానులు భాస్కర్ గౌడ్, మామిడాల రాజేశం, పేరా శంకర్, పూదరి అనిల్ కుమార్, ఇడిదినేని లక్ష్మణ్, ముదం అనిల్, సప్ప రాకేష్, చీర్ల అరుణ్, బోయిన కిరణ్, మద్దిబోయిన రంజిత్ కుమార్, మండల ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మందమర్రి, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి పథకంలో ఎంపికైన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసి, పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఎగుడ రాయమల్లు కోరారు. మండలంలోని సారంగపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకం లబ్ధిదారులు గోళం సరిత ముత్యాల వెంకట రాజమల్లులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా శుక్రవారం ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వ 10 సంవత్సరాల కాలంలో ఒక నిరుపేదకు ఇల్లు నిర్మించి ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి పాటు పడుతుందని కొనియాడారు. లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి



**నిర్మల్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

హైదరాబాదులో గోసంరక్షకులకుపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్షులు విట్టల్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ కు అందజేశారు. ప్రభుత్వ వైఫల్యం తోని ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం వెంటనే కఠినంగా వివరించాలని వారు డిమాండ్ చేశారు

## నిర్మల్ ఆర్టీసీ డీపో నుంచి అయోధ్యకు ఆర్టీసీ సర్వీసు

### ప్రయాణికులు సద్వినియోగం అవశాన్ని చేసుకోవాలి డిపోమేనేజర్ పండరి

**నిర్మల్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి ఈ నెల 27వ తేదీన అయోధ్య, కాశీ యాత్ర టీజీ ఆర్టీసీ సూపర్ లగ్జరీ సర్వీసులు నడుపుతున్నట్టు నిర్మల్ డిఎం పండరీ తెలిపారు. పెట్టిన సంగతి తెలిసిందే, యాత్రకు భక్తుల నుండి స్పందన ఎక్కువగా ఉండడంతో నవంబర్ 6వ తేదీన మరొక బస్సు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ వివరించారు. ఈ బస్సు 6వ తేదీ నాడు మధ్యాహ్నం 1 గం!! కు నిర్మల్ నుండి బయలుదేరి తెల్లవారు 9 గం!! లకు ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంకు చేరుకుంటుంది. అక్కడ పవిత్ర స్నానం ఆచరించి మధ్యాహ్నం 2గంటలకు కాశీ చేరుకుంటుంది. అక్కడ కాశి విశ్వనాథ్, విశాలాక్షి, అన్న పూర్ణ మాత, గంగాహారతి తీసుకొని ఆ రోజు రాత్రి కాశీలోనే నైట్ హాల్ట్ తెల్లవారి అయోధ్యకు చేరుకొని బాలరాముని దర్శించుకొని 9వ తేదీ రాత్రి నిర్మల్ చేరుకొనును ఒకరికి 6400/- రూపాయలు ఉంటుందని మన నిర్మల్ బస్టాండ్‌లో గాని tgsrtcbus.in సైట్‌లో లాగిన్ అయి ఫోన్‌లో కూడా బుక్ చేసుకోవచ్చని డిపోమేనేజర్ తెలిపారు.

# పులి గాండ్రింపులు.. డప్పు చాటింపులు

### అటవీ గ్రామాల్లో కంటిమీద కునుకు కరువు
### సరిహద్దు గ్రామాల్లో భయంభయం
### ఎవరు ఒంటరిగా బయటకు వెళ్లొద్దని హెచ్చరిక

**కాగజ్‌నగర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఎక్కువగా పత్తి చేన్లు అటవీ ప్రాంతాల్లో ఉండడం.. దిగుబడి చేతికి వచ్చే సమయం కావడంతో రైతులు, కూలీలు పంటల కాడికి వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. కాగజ్‌నగర్ మండలం రాస్పెల్లి, సార్సాల గ్రామాల మధ్య పెద్దపులి కదలికలు ఉన్నాయి. గురువారం సాయంత్రం అటవీ అధికారులు పెద్దపులి అడుగుజాడలను గుర్తించారు. రాత్రి సమయంలో ఎవరు ఒంటరిగా బయటకు వెళ్ళవద్దని గ్రామాల్లో డప్పు చాటింపు అటవీ శాఖ అధికారులు వేయించారు. జిల్లాలో రోజురోజుకు పులి సంచారం ఎక్కువవుతుండడంతో పట్టపగలు కూడా చేన్లకు వెళ్లలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. బెజ్జూర్, పెంచికల్‌పేట్, చింతలమానేపల్లి మండలాల్లోని ప్రాణహిత అటవీ ప్రాంతాల్లో





పులుల సంచారం నాలుగు రోజులుగా ఎక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో గ్రామాల్లో ఎప్పుడేమీ జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు.

**ప్రాణహితను దాటి..**

జిల్లా సరిహద్దున ఉన్న మహారాష్ట్ర అటవీ ప్రాంతాల నుంచి ప్రాణహితను దాటి జిల్లా అడవుల్లోకి ప్రవేశిస్తున్న పులులు కాగజ్‌నగర్ అటవీ ప్రాంతాల్లో సంచరిస్తున్నాయి. ఆసిఫాబాద్ డివిజన్‌లోకి వెళ్లిన పులి కాగజ్‌నగర్ పెద్దవాగు వైపు నుంచి కాగజ్‌నగర్ అటవీ ప్రాంతంలోకి ప్రవేశించినట్లు అటవీ అధికారులు భావిస్తున్నారు.

## తాళ్లపేట్ పాఠశాలకు ప్రింటర్ వితరణ



**దండేపల్లి, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

మండలంలోని తాళ్లపేట్‌కు గ్రామ ప్రాథమిక పాఠశాలకు లింగాపూర్‌కు చెందిన బోడ రాజశేఖర్ (చంటి) రూ.14 వేల విలువ గల ప్రింటర్‌ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలను మరిచిపోకుండా పాఠశాలకు ఉపయోగపడే వస్తువులను వితరణ చేయడం అభినందనీయమన్నారు. పేద, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు ప్రభుత్వ చదువుకుంటారని, వారికి అన్ని విధాలా ఉపయోగపడేటట్లు లేజర్ ప్రింటర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి మంత్రి రాజు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బానావత్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, కష్టపడి చదువుకోవా లన్నారు. బోడ రాజశేఖర్ అందజేసిన ప్రింటర్‌ను విద్యార్థుల అవసరాల కోసం ఉపయోగిస్తామన్నారు. ప్రింటర్‌ను అందజేసిన శేఖర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మంత్రి రాజు, తాళ్లపేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్ సుదర్శన్, తాళ్లపేట్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రామరాజు, పోలంపల్లి శ్రీనివాస్, మీనాక్షి, సీఆర్పీ రాజ్ మహమ్మద్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

నిరుపేదల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అడ గ్రామపంచాయతీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వర్షాకాలం ముగిసినందున నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, నిర్మాణ దశల వారీగా బిల్లులు సంబంధిత లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ఉచితంగా ఇసుకను అందిస్తుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను పర్యవేక్షించాలని, ప్రతిరోజు లబ్ధిదారులతో మాట్లాడి పనుల పురోగతిపై సమీక్షించాలని తెలిపారు. జిల్లాలో లబ్ధిదారులకు మంజూరైన ప్రతి ఇందిరమ్మ ఇంటి పనులు మొదలు పెట్టే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి.డి. వేణుగోపాల్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## సమయపాలన పాటించని పశువైద్య సిబ్బంది

### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పశు యజమానులు

**నార్నూర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని పశు వైద్య సిబ్బంది పనితీరుపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. విధి నిర్వహణను సక్రమంగా చేయకపోవడంతో ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉండవలసిన పశువైద్య సిబ్బంది మధ్యాహ్నం అయిందంటే చాలు ఆసుపత్రికి తాళం వేసి వెళ్లిపోతున్నారు. దీంతో తమ పశువులకు వైద్యం కోసం వస్తే దవఖానకు తాళం వేసి ఉండడంతో వెను తిరిగి నిరాశగా వెను తిరుగుతున్నారు. సిబ్బందిని అడిగే వారు లేక సమయపాలన పాటించడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పశు వైద్య శాఖ జిల్లా అధికారులు స్పందించి పశు వైద్య సిబ్బంది సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని పశుపోషకులు కోరుతున్నారు. వెటర్నరీ అసిస్టెంట్‌ను ఫోన్‌లో వివరణ కోరగా ఇతర గ్రామంలో పశువులకు గాలికుంటు టీకాలు వేయడానికి వెళ్లినట్లు ఆయన సమాధానం ఇచ్చారు.

## జాగృతిలో బీఆర్ఎస్ నాయకుడి చేరిక



**ఆదిలాబాద్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ జాగృతిలో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ గోపు వేణుగోపాల్ యాదవ్ చేరారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు.

# భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్‌ను పకడ్బందీగా అమలు చేయాలి




**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**ముథోల్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్‌ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో, అమృత్ 2.0 పథకం కింద భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భైంసా మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ దోహదపడుతుందని అన్నారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే పూర్తిచేయడంతో పాటు, సోషియో ఎకమిక్ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. వివిధ జిల్లా శాఖ అధికారులు 15 రోజులలోపు సంబంధిత డాటా మొత్తం అందజేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఆయా శాఖల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు చేసిన ప్రణాళికల వివరాలు అందించాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుతో మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ వంటి మౌళిక సదుపాయాలు మెరుగుపడతాయని వివరించారు. మాస్టర్ ప్లాన్ అమలులో సంబంధిత అధికారులందరూ భాగస్వామ్యం అవ్వాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, జి.ఐ.ఎస్ హబ్ డిటిసిపి ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్వినీ యాదవ్, డిటిసిపివో వరంగల్ ఆర్డీ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.




## చదువుతోనే మంచి భవిష్యత్తు

### కన్నెపల్లి ఎస్సై భాస్కర్ రావు

**కన్నెపల్లి, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులకు చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని కన్నెపల్లి ఎస్ఐ భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల సందర్భంగా కన్నెపల్లి పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన విధులు విద్యార్థులకు తెలియజేస్తూ పోలీస్ స్టేషన్‌లో ఉండే కమ్యూనికేషన్ సెట్, లాకప్ రూమ్స్ వారు ఉపయోగించిన ఇతర పరికరాల గురించి తెలియజేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ జీవితంలో స్థిరపడాలంటే విద్యార్థి దశ నుండే మంచిగా చదువుకోవాలని, చదువులో ప్రతిభ ఫలితంగానీ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చు అని తెలిపారు. జీవితంలో స్థిరంగా ఉండాలంటే చదువే ముఖ్యమని అన్నారు.

## భారీ వర్షానికి జలమైన రోడ్లు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా వర్షం దంచికొట్టింది. ఉదయం నుంచి ఆకాశంలోని నల్లని కారు మబ్బులు ఏర్పడి చీకటి వాతావరణం నెలకొంది. దీంతో సాయంత్రం ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. భారీ ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కాలనీలోని రహదారులు జలమయమయ్యాయి.

## విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

**నేరడిగొండ, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు కల్తీ ఆహారాన్ని తినకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆరోగ్య పర్యవేక్షకుడు జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం నేరడిగొండ మండలంలోని వడూర్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వివిధ ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మౌనిక, సంగీత, సంధ్య, పుష్ప పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి



**నిర్మల్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ శివారులో గల పంట చేనులో మేతకు వెళ్లిన గేదె విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగిలి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆదుముల్ల నారాయణ కు చెందిన గేదె ప్రతిరోజులాగే మేతకు వెళ్ళింది. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కు కంచె లేకపోవడంతో అటుగా వెళ్లిన గేదె తగిలి మృతి చెందినట్లు రైతు వాపోయాడు. ఈ విషయాన్ని విద్యుత్ అధికారులకు తెలియజేయడంతో అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. గేదె లక్ష రూపాయల విలువ ఉంటుందని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

## విదేశీ విద్యా విధానం అధ్యయానికి ఇంటర్వ్యూలు

### దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్




**నిర్మల్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
విదేశీ విద్యా విధానం అధ్యయానికి దరఖాస్తులు చేసుకున్న ఉపాధ్యాయులకు ఇంటర్వ్యూలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు జిల్లాలోని ఉపాధ్యాయులను విదేశీ విద్యా విధానాలు పరిశీలించేందుకు ఆసక్తి గల ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఉపాధ్యాయుల ఎంపిక కొరకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం రాత్రి తన చాంబర్ లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో విద్యా విధానాన్ని అధ్యయనం చేసి, జిల్లాలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఇంటర్వ్యూలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈవో భోజన్న, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

### అదనపు కలెక్టర్ డీఈవో దీపక్ తివారి




**ఆసిఫాబాద్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం దృష్ట్యా జిల్లాలో చేపట్టిన ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్, జిల్లా ఇన్‌చార్జి డీఈవో దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల్ నుంచి జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతిగౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, ఇతర అధికారులతో కలిసి శుక్రవారం ఎంపీడీవో ఎంపీవో, ఎంఈవో, సహాయ ప్రాజెక్టు అధికారులు, సహాయ ప్రోగ్రాం మేనేజర్లు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్, గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. సదరం యూడీఐడీ, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి, ఉపాధి హామీ పథకం పనులు, పేరెంట్స్ కమిటీ సమావేశాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణ పనులు ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. సదరం శిబిరాల ద్వారా అర్హత కలిగిన దివ్యాంగులకు యూడీఐడీ గుర్తింపు కార్డులు జారీ చేయాలని చెప్పారు. నిరుపేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. త్వరగా ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకునే విధంగా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం చేపట్టిన మౌలిక సదుపాయాల పనులు వేగవంతం చేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. పాఠశాలల్లో నిర్వహించే సమావేశాల్లో తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తూ విద్యార్థులు చదువులో రాణించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



### విద్యాలయాన్ని సందర్శించి..

## పలు సూచనలు చేసి

**వాంకిడి, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి శుక్రవారం సందర్శించి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా వంటగది, మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని చెప్పారు. విద్యార్థుల గైర్హాజరకు గల కారణాలను వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకోవాలని తెలిపారు. పాఠశాల రికార్డులు, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించలని తెలిపారు. ప్రధాన మంత్రి శ్రీ పథకం కింద పాఠశాలలో చేపట్టిన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని, పనుల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. విద్యార్థినులతో మాట్లాడుతూ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాభ్యాసం, మధ్యాహ్న భోజనం నాణ్యత, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు పథకాలను విద్యార్థినులు సక్రమంగా వినియోగించుకోవాలని, చదువుపై శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యుత్ అధికారుల పల్లెబాట

**చెన్నూర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కొమ్మెర సెక్షన్ పరి ధిలోని సోమనపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్ వినియోగదారులకు పలు సూచన లు చేశారు. నాణ్యమైన వైర్లు, స్విచ్‌లు వాడాలని సూచించారు. ఇంటికి ఎర్తింగ్ చేసుకోవాలని, ఫ్రిజ్‌లు, కూలర్లు ప్రతి ఒక్కదానికి ఎర్తింగ్ చేయించాలన్నారు. ఎర్తింగ్ చేసుకుంటే ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు. ఇంటికి నాణ్యమైన సర్వీస్ వైరు, డీపీ మెయిన్ స్విచ్ ఫ్యూజ్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ ఫిర్యాదులుంటే టోల్‌ఫ్రీ నెంబర్ 1912కు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ట్రాన్స్‌కో ఏఈ కేశెట్టి శ్రీనివాస్, లైన్ ఇన్‌స్పెక్టర్ రాజమల్లు, లైన్‌మెన్ సురే ష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించాలి

### డీఐఈఓ జాదవ్ గణేశ్



**ఉట్నూర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులకు విద్యానందించేందుకే అధ్యాపకులు ప్రత్యేక కృషి చేయాలని డీఐఈఓ జాదవ్ గణేశ్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలని సూచించారు. సకాలంలో సీలబస్‌ను పూర్తి చేసుకోవాలన్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని అన్నారు. సైన్స్ అధ్యాపకులకు ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై పలు రకాల సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, సువర్ణ, గణేశ్, తిరుపతి, దత్తు, సుధాకర్, నిలోఫర్ రాణా, విష్ణు, మల్లేశ్, ప్రకాశ్, సాయి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కేయూ డిగ్రీ పరీక్ష ఫీజు గడువు 27 వరకు పెంపు

**బెల్లంపల్లి, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
కాకతీయ విశ్వవిద్యాలయం డిగ్రీ 1, 3, 5 సెమిస్టర్ల పరీక్ష ఫీజు గడువును ఈనెల 27వ తేదీ వరకు పొడిగించినట్లు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ తెలిపారు. విశ్వవిద్యాలయ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, తొలుత ఈనెల 23 వరకు ఉన్న గడువును నాలుగు రోజులు పెంచి, ఆన్‌లైన్ ద్వారా ఫీజు స్వీకరించనున్నట్లు వివరించారు.



# ఎయిడ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి






**ఆసిఫాబాద్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
హెచ్ఐవి, ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి నియంత్రణలో బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, తెలంగాణ హెచ్ ఐ వి/ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ, అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, మంచిర్యాల , ఆసిఫాబాద్ జిల్లాల క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ నీలిమలతో కలిసి పాల్గొని కలెక్టరేట్ భవనం నుండి పట్టణంలోని బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొమురంభీం ఆసిఫాబాద్ ను హెచ్ఐవి/ ఎయిడ్స్ రహిత జిల్లాగా నిర్మిద్దామని, ప్రతి ఒక్కరూ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. హెచ్ ఐ వి/ఎయిడ్స్ వంటి లక్షణాలు ఉంటే వీలైనంత త్వరగా పరీక్షించుకొని సత్వర వైద్య సేవలు పొందాలని, జీవిత భాగస్వామికి కూడా పరీక్షలు చేయించాలని తెలిపారు. వ్యాధిపై బాధ్యత గల పౌరుడిగా సమగ్ర అవగాహన కలిగి ఉండి పొరుగు వారికి అవగాహన కల్పించాలని, వ్యాధిగ్రస్తుల పట్ల స్నేహభావంతో మెలిగి వారిలో ఆత్మస్థైర్యం నింపాలని తెలిపారు. వ్యాధి వ్యాప్తి నివారణకు నిరంతరం సహకరించాలని, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా వారిని ఆదరించి ఆత్మవిశ్వాసం కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా అందరిచే హెచ్ఐవి/ ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ పట్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఉద్యోగులు, యువజన సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు




**లక్షెట్టిపేట, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
మండలంలోని దౌడపల్లి గ్రామంలో యూనియన్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ కరీంనగర్ రీజినల్ మేనేజర్ డి. అపర్ణ రెడ్డి మాట్లాడుతూ... ఆర్థిక సమగ్రత, డిజిటల్ లావాదేవీల ప్రాముఖ్యత, గ్రామీణ ప్రజలలో ఆర్థిక స్వావలంబన పెంపుకు ఈ సదస్సు ప్రత్యేకంగా నిర్వహించామని తెలిపారు. ప్రజా ప్రయోజన పథకాలైన ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన (పీఎంజేడీవై) బ్యాంక్ ఖాతాలు తెరవడం, ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన (పీఎంజేజేబీవై), ప్రధాన్ మంత్రి సురక్ష భీమా యోజన (పీఎంఎస్బీవై ), ఆటల్ పెన్షన్ యోజన (ఏపీవై) వంటి పథకాల గురించి సమగ్రంగా వివరించారు. అలాగే (కేవైసీ )పూర్తి చేయని సేవింగ్స్ ఖాతాలను తక్షణమే అప్‌డేట్ చేయాలని సూచించారు. డిజిటల్ లావాదేవీలు, ఆన్‌లైన్ సేవలు, భద్రతా ప్రమాణాలపై ప్రజలతో చర్చించారు. ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన (పీఎంజేజేబీవై) లబ్ధిదారులలో ఒకరైన తోగటి తిరుమల కుటుంబానికి రూ. 2,00,000/- (రెండు లక్షల రూపాయల) చెక్కును యూనియన్ బ్యాంక్ కరీంనగర్ రీజినల్ మేనేజర్ డి. అపర్ణ రెడ్డి అందజేశారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులందరికీ సద్వినియోగం చేసుకోవడమే ప్రధాన ఉద్దేశ్యమని యూనియన్ బ్యాంక్ దౌడపల్లి శాఖ మేనేజర్ బిశ్వనాధ్ తెలిపారు.



## కోలిండియా స్థాయి పోటీలో రాణించాలి

**మందమర్రి, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
సింగరేణి కార్మిక క్రీడాకారులు, కళాకారులు కోలిండియా స్థాయిలో జరిగే పోటీల్లో ప్రతిభ కనబరిచి, సింగరేణి సంస్థకు ఏరియాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఏరియా సీనియర్ పిఓ, క్రీడల గౌరవ కార్యదర్శి ఎం కార్తీక్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, కేకే 5 గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ లు కోరారు. ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో 61వ వార్షిక క్రీడల్లో భాగంగా పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన అవుట్ డోర్ హాకీ పోటీలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై, పోటీలను ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, కళాకారులు కోలిండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి, సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారన్నారు. సీనియర్ క్రీడాకారులు సంస్థలో పని చేస్తున్న యువ ఉద్యోగు లను, క్రీడలకు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శారీరక దృఢత్వానికి సైతం తోడ్పడతాయని తెలిపారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారవుతారన్నారు. ఈ పోటీల్లో కేకే గ్రూప్ విజేతలుగా నిలువగా, కాసీపేట, శాంతిఖని గ్రూప్ రన్నర్స్‌గా నిలిచారు.

# భైంసా, ముధోల్ పోలీస్ స్టేషన్‌లలో ఓపెన్ హౌస్

**ముధోల్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
పోలీస్ అమరవీరుల దినం (పోలీస్ ఫ్లాగ్ డే) వారోత్సవాల్లో భాగంగా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు శుక్రవారం భైంసా పట్టణ పోలీస్ స్టేషన్, ముధోల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భైంసా పట్టణంలోని వేదం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, ముధోల్‌లోని విద్యార్థినిలు పాల్గొన్నారు. వారికి పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక పరికరాలు, సైబర్ నేరాల గురించి, గంజాయి వాడకంపై కలిగే అనర్థాలు, పోలీసు విధులు,షీ టీమ్, భరోసా, సెక్యూరిటీ, ఆంటీ నార్కోటిక్ డ్రగ్, డాగ్ స్క్వాడ్ విభాగాల విధులు, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు, పోలీసులు చేసిన ప్రతిభ, త్యాగాలు తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు. పోలీస్ స్టేషన్‌లో పని చేసే ప్రతి సిబ్బంది విధులు, బాధితులు పోలీస్ స్టేషన్‌కు ఎలా ఫిర్యాదు ఇవ్వాలి, ఆ ఫిర్యాదు తర్వాత ఏశాఖ ఎలా విచారణ జరుపుతుందన్న



అంశాలను విద్యార్థులకు వివరించారు. కొన్ని పరికరాల పనితీరును ప్రాక్టికల్‌గా చూపించారు. డయల్ 100 విధానం గురించి, బాధితులు కాల్ చేసిన వెంటనే పోలీసులు ఎలా స్పందిస్తారన్న విషయాలను కూడా క్లుప్తంగా వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చి, ఆయుధాల వినియోగం ప్రదర్శించారు. ఈ సందర్భంగా భైంసాలో ఇన్స్పెక్టర్ గోపినాథ్, ముధోల్‌లో ఇన్స్పెక్టర్ మల్లేష్, ఆర్ఐ రమేష్, ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది కలిసి, విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరిట సైబర్ మోసం

### రూ.48,500 నష్టపోయిన బాధితుడు

**మంచిర్యాల, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
మందమర్రి పట్టణంలోని మొదటి జోన్ ప్రాంతానికి చెందిన యువకుడు పార్ట్ టైమ్ ఉద్యోగం పేరిట సైబర్ వాళ్ళో చిక్కి ఆన్ లైన్ మోసానికి గురైన ఘటన శుక్రవారం వెలుగు చూసింది. పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం 'గూగుల్ రివ్యూ మేనేజ్మెంట్' సంస్థలో ఉద్యోగం పేరుతో వచ్చిన వాట్సాప్ మెసేజ్‌కు స్పందించి, సులభంగా డబ్బు సంపాదించవచ్చని ఓ బాధితుడు రూ. 48,500లు నష్ట పోయారన్నారు. ఈ సం ఘటనలో సైబర్ నేరగాళ్లు ముందుగా చిన్న టాస్క్‌లతో పూర్తి చేయించి, రూ. 200 వంటి స్వల్ప మొత్తాన్ని జీతంగా చెల్లించారని, తరువాత, ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, బాధితుడిని పలు దఫాలుగా వారి ఖాతాలకు డబ్బు పంపమని ఒత్తిడి చేయగా రూ. 48,500 చెల్లించి నష్ట పోయారన్నారు. ఇటువంటి మోసపూరిత సైబర్ వలలో ఎవరూ చిక్కుకోవద్దని, గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఆన్లైన్, పార్టైమ్, జాబ్ ఆఫర్లను అస్సలు నమ్మొద్దని సూచించారు.. అలాగే, బ్యాంక్ వివరాలు, ఓటీపీ, ఏటీఎం పిన్, ఇతర వ్యక్తి గత సమాచారాన్ని ఫోన్లో గానీ, మెసేజ్ల ద్వారా గానీ ఎవరికీ తెలుపొద్దని కోరారు. ప్రతి ఒక్క రూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండి, అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఇటీవల మంచిర్యాల జిల్లాలో సైబర్ మోసాలు ఎక్కువయ్యాయి. ఇటీవల ఓ యువకుడు పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకున్నాడు.

# తగ్గిన దరఖాస్తులు.. పెరిగిన ఆదాయం

గత ఏడాది కంటే 8.39 కోట్ల ఆదాయం పెరుగుదల

## 27న లక్కీడ్రాకు ఏర్పాట్లు

**నిర్మల్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
ప్రజా పాలన ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా నూతన మద్యం పాలసీ టెండర్ల ప్రక్రియ గురువారంతో ముగిసింది. జిల్లాలో మొత్తం 47 మద్యం షాపులకు టెండర్ల ప్రక్రియను ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్వహించారు. ఈనెల 18 వరకు టెండర్ దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించిన ప్రభుత్వం ఆ గడువును 23 వరకు కొనసాగించింది. జిల్లాలో మొత్తం 47 షాపులకు 991 దరఖాస్తులు రాగా ప్రభుత్వానికి 29.73 కోట్ల ఆదాయం సకూరింది. రెండేళ్ల క్రితం నిర్వహించిన టెండర్లను 10 67 దరఖాస్తులు రాగా 21.10 కోట్ల ఆదాయం రాగా ఈసారి



డిపాజిట్ ఫీజులు మూడు లక్షలకు పెంచడంతో అదనంగా 8.39 కోట్ల ఆదాయం లభించినట్టు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. 2025 27 రెండు సంవత్సరాల మద్యం పాలసీగాను మద్యం షాపులు దక్కించుకునేందుకు ఈసారి పెద్ద ఎత్తున వ్యాపారులు ఉద్యోగులు రియల్ ఎస్టేట్లు రాజకీయ నాయకులు బినామీ పేర్లతో టెండర్లు వేసినట్టు ప్రచారం జరుగుతుంది. ఎక్సైజ్ శాఖ కూడా ఈసారి మద్యం ఆదాయ వనరులను పెంచుకునేందుకు జిల్లాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి మద్యం టెండర్ల ద్వారా కలిగే లాభాలను వివరిస్తూ ప్రచారం చేసి దరఖాస్తుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకున్నారు. అయితే దరఖాస్తుల సంఖ్య పెరిగినప్పటికీ ఆదాయం పెరగడంతో వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తి కావడంతో ఈనెల 27న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసిన టెండర్దారులకు లక్కీ డ్రా ద్వారా మద్యం షాపులను కేటాయించేందుకు కావలసిన ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.



## మాజీ ఎంపీపీ కిడ్నాప్ కలకలం

**బెల్లంపల్లి, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మాజీ మండల పరిషత్ అధ్యక్షులు గోమాస శ్రీనివాస్‌ను కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారనే వదంతులు వినిపిస్తున్నాయి. గురువారం సాయంత్రం బెల్లంపల్లి ప్రాంతంలో నెంబర్ ప్లేట్ లేని వాహనంలో వచ్చిన కొంతమంది గోమాస శ్రీనివాస్ ను కిడ్నాప్ చేశారని తెలుస్తుంది. కిడ్నాప్‌కు గురైన మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌పై రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో నకిలీ భూమి పత్రాలు చూపించి డబ్బులు వసూలు చేశారని ఆరోపణపై కొంతమంది ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసుల విచారణ జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో గోమాస శ్రీనివాస్ ను గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసి ఉంటారేమోనని అనుమానాలు బెల్లంపల్లిలో వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై స్పష్టత రావాల్సి ఉంది.

## పోలీసుల పనితీరుపై అవగాహన



**బెల్లంపల్లి, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పోలీసుల పనితీరుపై శుక్రవారం విద్యార్థులకు సీఐ శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పోలీసు శాఖ ప్రజలకుఅందిస్తున్న సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎఫ్ఐఆర్ నమోదు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ఫింగర్ ప్రింట్ విధానం, 100 డయల్ సేవలపై వివరించారు.

## వృద్ధుడిపై గొడ్డలితో దాడి

**పెంచికల్‌పేట్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. పెంచికల్ పేట మండలం దర్గాపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఓ వృద్ధుడిపై గొడ్డలితో దాడి జరిగింది. వివరాల్లోకి వెళ్లితే.. పెంచికల్ పేట మండల పరిధిలోని దర్గాపల్లి గ్రామానికి చెందిన కర్నెబాపు వృద్ధుడి పై అదే గ్రామానికి చెందిన సాద్‌గారి ఇస్తారీ గొడ్డలితో దాడి చేసినట్టు తెలిపారు. దీంతో తీవ్ర గాయాలపాలైన కర్నె బాపు పరిస్థితి విషమంగా ఉంది. వైద్యం కోసం కాగజ్‌నగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ హాస్పిటల్ కి తరలించారు. దర్గా పెల్లి గ్రామాన్ని పెంచికల్‌పేట ఎస్సై అనిల్ కుమార్ సందర్శించారు. బాపుపై దాడికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.



## అన్నదాతలకు భీమా

## 'ఇఫ్కో సంకటహరణ బీమా'

**ఆసిఫాబాద్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
సహకార సంఘాల నుంచి ఇఫ్కో ఎరువులను కొనుగోలు చేసే ప్రతీ రైతుకు ఆ సంస్థ ఉచితంగా సంకటహరణ బీమా పథకాన్ని వర్తింపజేస్తోంది. రైతులు ఎటువంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. సంస్థ ఎరువులను కొనుగోలు చేస్తే చాలు ప్రమాదాల్లో మృతి చెందినా, అంగవైకల్యం సంభవించినా వారికి ఈ బీమా వర్తిస్తుంది. ప్రాథమికంగా రైతులు సహకార సంఘాల ద్వారా ఇఫ్కో ఎరువులను కొనుగోలు చేయాలి. వీటిని కొనుగోలు చేసిన రైతు ప్రమాదవశాత్తు మరణిస్తే వందశాతం, రెండు అవయవాలు కొల్పోతే 50 శాతం, ఒక అవయవం కోల్పోతే 25 శాతం బీమా పరిహారం అభిస్తుంది. కొనుగోలు చేసిన నెల రోజుల నుంచి 12 నెలల వరకు ఈ బీమా ప్రయోజనం ఉంటుంది. రహదారి ప్రమాదాలు, నీటిలో మునిగిపోవడం, పాముకాటు, గ్యాస్ సిలిండర్ పేలడం, అగ్ని యంత్రాలవల్ల కలిగే ప్రమాదాలకు ఇది వర్తిస్తుంది.ప్రతి ఎరువు బస్తా లేదా నానో ఎరువు బాటిల్‌పై 10వేల రూపాయల బీమా వర్తిస్తుంది. అత్యధిక బీమా పరిమితి రెండు లక్షల రూపాయలు. అదే



విధంగా ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే ప్రమాదాలకు వర్తించదు. రసీదుపై తేదీ, కొనుగోలుదారుడి పేరు, తండ్రి లేదా భర్త పేరు, చిరునామా, కొనుగోలు చేసిన ఇఫ్కో ఎరువుల సంఖ్య, నామినీ పేరు, కొనుగోలుదారుడి సంతకం, వేలి ముద్ర ఉండాలి. బీమా ప్రయోజనం పొందడానికి కొనుగోలు అసలు రసీదుపత్రం అవసరం. రసీదుతో పాటు కొనుగోలు వివరాల ధ్రువీకరకణకు విక్రయాల రిజిస్టర్ నకలు పత్రం, పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైన ఎఫ్ఐఆర్ కాపీ, వైద్యుడి చికిత్స నివేదిక, పోస్ట్‌మార్టం నివేదిక, మరణ ధ్రువపత్రం సమర్పించాలి. క్లెయిం పత్రాలను ప్రమాదం సంభవించిన తేదీ నుంచి రెండు నెలల్లోగా సికింద్రాబాద్‌లోని ఇఫ్కో టోకియో సాధారణ బీమా కంపెనీ లిమిటెడ్‌కు పంపించాలి.

## వృత్తి నైపుణ్యత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలి



**నిర్మల్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనార్టీలకు వృత్తి నైపుణ్య ఉపాధి కోసల కోసం అరులైన అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మోహన్ సింగ్ తెలిపారు. అభ్యర్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మైనార్టీ సంక్షేమ శాఖ విచ్చేస్తుందని అభ్యర్థులు వచ్చేనెల ఆరులోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

ప్రమాదవశాత్తు సోయా నూర్పిడి

## యంత్రంలో చిక్కుకుని వ్యక్తి మృతి





**కుభీర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
సోయా పడుతూ ఆ యంత్రంలో చిక్కుకుని ఒక వ్యక్తి మృతి చెందాడు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలం, పాత సౌంవ్లీ గ్రామంలో ఈ విషాదం చోటుచేసుకుంది. సోమనాథ్ (34) అనే వ్యక్తి గత కొంతకాలంగా సోయా నూర్పిడి యంత్రం ద్వారా రైతులు పండించిన సోయాలను తీస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఎప్పటిలానే శుక్రవారం గ్రామానికి చెందిన సంతోష్ చేనులో సోయా నూర్పిడి చేసేందుకు వెళ్లాడు సోమనాథ్. మధ్యాహ్నం 2 గంటల సమయంలో నూర్పిడి యంత్రంలో ఏదో చిక్కుకోవడంతో.. దాన్ని బయటకు తీసే క్రమంలో సోమనాథ్ ప్రమాదవశాత్తు అందులో ఇరుక్కున్నాడు. అతడు యంత్రంలో చిక్కుకుపోవడం చూసి.. అక్కడే ఉన్న కొందరు వెంటనే యంత్రాన్ని ఆఫ్ చేశారు. కానీ, అప్పటికే సోమనాథ్‌కు తీవ్ర రక్తస్రావమైంది. తలకు, నడుముకు, చేతులకు తీవ్ర గాయాలపాలై.. కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఆయనను ఆస్పత్రికి తరలించారు. సోమనాథ్ ప్రమాదానికి గురైన విషయాన్ని గ్రామానికి చెందిన విట్టల్ వెంటనే ఆయన భార్య రుక్మాబాయికి ఫోన్ చేసి తెలియజేశారు. పెద్దమ్మడుగుల్లో ఉన్న బైసా ఆసుపత్రికి సోమనాథ్‌ను తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు కువిరి ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.



ద్విచక్ర వాహనదారులు

## హెల్మెట్ ధరించాలి


### టోల్ గేట్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్

**మందమర్రి, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని టోల్ గేట్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్ కోరారు. శుక్రవారం పట్టణం లోని కేకే 2 టోల్ గేట్ ఆవరణలో వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రహదారి ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించక పోవడం వల్ల అత్యధికంగా ప్రాణనష్టం సంభవిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వాహనదారులు రహదారి నిబంధనలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. హెల్మెట్ ధరించడం వల్ల దురదృష్టవశాత్తు ప్రమాదాలు జరిగితే తలకు ఎలాంటి గాయాలు కాకుండా, స్వల్ప గాయాలతో బయటపడవచ్చన్నారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రయాణాలు సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వారసత్వ ఉద్యోగాలు కల్పించాలి

**నిర్మల్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో 61 సంవత్సరాలు దాటిన వీఆర్ఏలు వరకు వారసత్వ ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వం వెంటనే కల్పించాలని వీఆర్ఏ వారసత్వ అభ్యర్థుల సంఘం శుక్రవారం జెసి కిషోర్ కుమార్ కు వినతిపత్రం అందించారు. నిర్మల్ జిల్లాలో 164 మంది వారసత్వ ఉద్యోగుల కోసం ఉద్యోగాల కోసం ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్నారని ప్రభుత్వం హామీ ఇచ్చినందున దాన్ని వెంటనే నెరవేర్చాలని వారు అధికారులకు విన్నవించారు.





## డబుల్ కాదు ట్రిపుల్ ఫీస్ట్..!

మెగాస్టార్ చిరంజీవి భోళా శంకర్ తర్వాత ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేసే కంటెంట్ ఇవ్వాలని విశ్వంభర మొదలు పెట్టారు. ఐతే ఆ సినిమా వి.ఎఫ్.ఎక్స్ వర్క్ వల్ల లేట్ అవుతుందని తెలిసి అనిల్ రావిపూడితో మన శంకర వరప్రసాద్ మొదలు పెట్టారు. మన శంకర వరప్రసాద్ 2026 సంక్రాంతికి రిలీజ్ ఫిక్స్ అయ్యింది. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషన్స్ మొదలు పెట్టగా మెగా ఫ్యాన్స్ కి మాత్రమే కాదు సినీ లవర్స్ కి ఇది సూపర్ ట్రీట్ ఇచ్చేలా ఉంది. మన శంకర వరప్రసాద్ సినిమాలో విక్టరీ వెంకటేష్ క్యామియో కూడా సినిమాకు నెక్స్ట్ లెవెల్ క్రేజ్ తెస్తుంది. ఇక ఈ సినిమాతో పాటు విశ్వంభర సినిమా కూడా నెక్స్ట్ సమ్మర్ కి రిలీజ్ కాబోతుంది. సమ్మర్ లో విశ్వంభర స్పెషల్ ట్రీట్ ఇవ్వాలని చూస్తుంది. చిరంజీవి సరసన త్రిష హీరోయిన్ గా నటించిన విశ్వంభర సినిమా ఆడియన్స్ ని ఒక కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుందని తెలుస్తుంది. ఇక నెక్స్ట్ మెగాస్టార్ చిరంజీవి బాబీ డైరెక్షన్ లో కూడా ఒక సినిమా ఫిక్స్ చేసుకున్నారు. వాల్తేరు వీరయ్య తర్వాత బాబీ, చిరంజీవి కాంబినేషన్ లో వస్తున్న సినిమా ఇది. బాలయ్యతో డాకు మహారాజ్ లాంటి యాక్షన్ సినిమా చేసిన బాబీ ఈసారి మెగాస్టార్ తో కూడా మెగా మాస్ మూవీతో రాబోతున్నారట. ఈ సినిమా అనౌన్స్ మెంట్ పోస్టరే గొడ్డలితో రివీల్ చేసి సర్ ప్రైజ్ చేశారు. సో మెగా మాస్ మూవీగా చిరు, బాబీ సినిమా వస్తుంది. ఐతే ఈ సినిమా కూడా నెక్స్ట్ ఇయర్ ఎండింగ్ రిలీజ్ ఉంటుందట. 2023 లో వాల్తేరు వీరయ్య, భోళా శంకర్ సినిమాలతో వచ్చిన చిరంజీవి మధ్యలో 2024, 25 రెండేళ్లు గ్యాప్ ఇచ్చారు. అందుకే 2026లో మెగాస్టార్ 3 సినిమాలు రిలీజ్ చేసే ప్లానింగ్ లో ఉన్నారట. మన శంకర వర ప్రసాద్, విశ్వంభర ఓకే కానీ బాబీ సినిమా నెక్స్ట్ ఇయర్ రిలీజ్ ఉంటుందా అంటే త్వరలో సెట్స్ మీదకు వెళ్తున్న ఈ సినిమాను ఎట్టి పరిస్థితుల్లో 2026 దసరా లేదా డిసెంబర్ రిలీజ్ చేసేలా చూడాలని మెగాస్టార్ చెబుతున్నారట. సో నెక్స్ట్ ఇయర్ మెగా ఫ్యాన్స్ కి డబుల్ ట్రీట్ కాదు ట్రిపుల్ ఫీస్ట్ అది కూడా మూడు కూడా మూడు డిఫరెంట్ సినిమాలుగా రాబోతున్నాయని చెప్పొచ్చు. ఐతే ఈ సినిమాలతో పాటు మెగాస్టార్ చిరంజీవి శ్రీకాంత్ ఓదెల తో ఒక సినిమా లైన్ లో ఉంది. ఆ సినిమాను నాని నిర్మిస్తున్నాడు. నానితో ది ప్యారడైజ్ చేస్తున్న శ్రీకాంత్ ఓదెల చిరంజీవితో సినిమాను నెక్స్ట్ సమ్మర్ మొదలు పెట్టే ఛాన్స్ ఉందని తెలుస్తుంది.

## 'కాంతారా' ను ఆకాశానికెత్తిన బన్నీ!



కన్నడ స్టార్ రిషబ్ శెట్టి నటించిన లేటెస్ట్ మూవీ 'కాంతారా చాప్టర్ 1' బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రేక్షకుల నుంచి సినీ విశ్లేషకులు, సెలబ్రిటీల వరకు అంతా ఈ సినిమాపై ప్రశంసలు కురిపించారు. తాజాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ఈ సినిమాను ప్రశంసిస్తూ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. నిన్న రాత్రి కాంతారా సినిమా చూశాను. వావ్ ఎంత అద్భుతమైన సినిమా అనిపించింది. సినిమా చూస్తూ ఒక ట్రాన్స్ లో ఉండిపోయాను! రచయితగా, దర్శకుడిగా, నటుడిగా వన్ మ్యాన్ షో చేసిన రిషబ్ శెట్టికి అభినందనలు. ఆయన ప్రతీ క్రాఫ్ట్ లోనూ రాణించారు. రుక్మిణి వసంత్, జయరామ్, గుల్షన్ దేవయ్య ఇతర నటీనటుల ప్రదర్శనలు చక్కగా ఉన్నాయి. సాంకేతిక నిపుణులు కూడా అద్భుతంగా పనిచేశారు. ముఖ్యంగా అజనీష్ సంగీతం, అరవింద్ కశ్యప్ సినిమాటోగ్రఫీ ధరణి ఆర్ట్ డైరెక్షన్, స్టంట్ మాస్టర్ అర్జున్ రాజ్, నిర్మాత విజయ్ కిరంగదురు మొత్తం చిత్రబృందానికి హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు. నిజాయితీగా చెప్పాలంటే సినిమాను వర్ణించడానికి మాటలు సరిపోవడం లేదు అంటూ కాంతారా సినిమాను ఆకాశానికెత్తారు హీరో అల్లు అర్జున్.



హీరో ధనుష్ స్వీయ దర్శకత్వంలో నిత్యామీనన్- ధనుష్ జంటగా నటించిన లేటెస్ట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 'ఇడ్లీ కొట్టు' ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. 'తిరు' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత ధనుష్- నిత్యామీనన్ ఈ సినిమా ఆ రేంజ్ లో ఆకట్టుకోలేకపోయింది. బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందన సొంతం చేసుకుంది. యావరేజ్ టాక్ రావడంతో నెలరోజులలోపే ఓటీటీ విడుదలకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అక్టోబర్ 29 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫార్మ్ నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు ఓటీటీ సంస్థ పోస్టర్ ను పంచుకుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, మలయాళం భాషల్లో కూడా అందుబాటులోకి రానుంది. ధనుష్ హీరోగా నటించిన ఈ చిత్రంలో రాజ్ కిరణ్, అరుణ్ విజయ్, షాలిని పాండే, సత్యరాజ్, సముద్రఖని తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఒక గ్రామంలోని ఇడ్లీ కొట్టు చుట్టూ అల్లుకున్న తండ్రీ-కొడుకుల అనుబంధం, మానవ సంబంధాలు, సాంప్రదాయ విలువలు నేపథ్యంలో హార్ట్-టచింగ్ ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇందులో ధనుష్ ఇందులో ఇందులో ధనుష్ ఇడ్లీ కొట్టు నడుపుకునే ఒక సాధారణ వ్యక్తి మురళి పాత్రలో నటించారు.

## ఓటీటీలోకి.. ధనుష్ 'ఇడ్లీ కొట్టు'



## పౌజీ భామ ఇంత సైలెంటా?

హీరోయిన్ గా ఛాన్స్ వస్తే ఆ సినిమా రిలీజ్ కు ముందే ఆ నటి నెట్టింట ఎతంగా ఫేమస్ అవుతుందో చెప్పాల్సిన పనిలేదు. నటిగా సక్సస్ అవుతుందా? లేదా? అన్నది తర్వాత సంగతి సోషల్ మీడియాలో మాత్రం సక్సెస్ అవ్వడం టార్గెట్ గా తమని తాము తెలివిగా ప్రమోట్ చేసుకుంటున్నారు. హీరోయిన్ ఛాన్స్ అనే అవకాశాన్ని తెలివిగా ఎన్ క్యాష్ చేసుకుంటున్నారు. స్థానికంగా ఫేమస్ అవుతున్నారు. టాలీవుడ్ ఇప్పుడేం చిన్న పరిశ్రమ కూడా కాదు. పాన్ ఇండియాలోనే ఓ సంచలనం. దేశాలు, ఖండాలు దాటి వరల్డ్ వైడ్ సంచలనం సృష్టించిన పరిశ్రమ. అలాంటి ఇండస్ట్రీలో హీరోయిన్ అవకాశం అంటే గ్రాండ్ గా భావించి తమని తాము తెలివిగా ప్రమోట్ చేసుకుంటున్నారు. దీంతో తర్వాత చిత్రాల్లో అవకాశాలు ఈజీ అవుతున్నాయి. ఫ్లాప్ ల్లో ఉన్న భామలు కూడా ఇప్పటికీ అవకాశాలు అందుకుంటున్నారు? అంటే కారణం పాపులారిటీ అన్నది ఎంతగా పనికొస్తుందన్నది అద్దం పడుతుంది. కానీ పాన్ ఇండియా సినిమా 'పౌజీ' లో ఛాన్స్ అందుకుని కూడా ఇమాన్వీ సైలెంట్ గా ఉంటం అన్నది ఆశ్చర్యంగా ఉంది. ప్రభాస్ హీరోగా నటిస్తోన్న చిత్రంలో ఇమాన్వీ హీరోయిన్ గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. ప్రభాస్ కి జోడీగా ఎంపిక చేసే విషయంలో దర్శకుడు హనురాఘవపూడి పెద్ద యుద్దమే చేసాడు. ఎంతో మంది హీరో యిన్లను.. బాలీవుడ్ నటీమణుల్ని ఎంతో మంది పరిశీలించి..టెస్ట్ షూట్ నిర్వహించి ఫైనల్ గా ఇమాన్వీని ఎంపిక చేసాడు. అధికారికంగా విషయాన్ని వెల్లడించాడు. అందం.. అభినయంతో ఇమాన్వికి సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ కూడా వచ్చింది. `పౌజీ` సెట్స్ కి వెళ్లిన కొన్ని నెలల అనంతరం ఇమాన్వీ ఓ డాన్స్ వీడియో కూడా షేర్ చేసింది. ఆ వీడియో తో తనలో డాన్సింగ్ స్కిల్స్ బయట పడ్డాయి. ఆ తర్వాత మళ్లీ అమ్మడు మరో వీడియో గానీ..ఫోటోలు గానీ షేర్ చేయలేదు. అసలు నెట్టింట ఆమె గురించి చర్చ కూడా జరగలేదు. `పౌజీ` గురించి అప్ డేట్స్ కూడా ఏవీ లేకపోవడంతో ఇమాన్వీ గురించి కనీసం చర్చకు కూడా రాలేదు. ఇంత పెద్ద ప్రతిష్టాత్మక చిత్రంలో ఛాన్స్ వచ్చిందంటే? ఏ నటి అయినా వ్యక్తిగతంగా తనను తాను ప్రమోట్ చేసుకునే పనిలో ఉంటుంది. కానీ అలాంటి ఛాన్స్ తీసుకోకుండా `పౌజీ` షూటింగ్ కే పరిమితమైంది. మరి సినిమా రిలీజ్..రిజల్ట్ తర్వాత అవకాశాలు తననే వెతుక్కుంటూ వస్తాయి? అన్న నమ్మకంతో కావొచ్చు.



## బీచ్ ఒడ్డున అందాలతో మదోన్నా..

ఈ మధ్యకాలంలో హీరోయిన్స్ ఎక్కువగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో ప్రేక్షకులను కట్టిపడేస్తున్నారు. ముఖ్యంగా ఫాలోవర్స్ ను పెంచుకునే పనిలో పడిన వీరు ఒకవైపు ఇలా అందాలతో ఆకట్టుకుంటూనే మరొకవైపు పలు బ్రాండ్లను ప్రమోట్ చేస్తూ ఆదాయాన్ని కూడా పొందుతున్నారు. ఇంకొంతమంది తమ సినిమా ప్రమోషన్లకు సంబంధించిన విషయాలను అలాగే.. వ్యక్తిగత విషయాలను కూడా సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకుంటేనే సినిమాలలో అవకాశాలు వస్తాయనే వాదన కూడా ఇప్పుడు ఎక్కువగా వినిపిస్తున్న నేపథ్యంలో తాజాగా మరో హీరోయిన్ కూడా తన అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది.ఆమె ఎవరో కాదు మదోన్నా సెబాస్టియన్. తన నటనతోనే కాదు గ్లామర్ తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ ముద్దుగుమ్మ.. తాజాగా బీచ్ వద్దున సేదతీరుతూ అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ సముద్రుడికే చెమటలు పట్టించేలా తన అందాలతో హీట్ పెంచేసింది ఈ ముద్దుగుమ్మ.ప్రస్తుతం మదోన్నా సెబాస్టియన్ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో అమ్మడి అందం రోజురోజుకు పెరుగుతోంది అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలకి ఫాలోవర్స్ కూడా పెరిగిపోతున్నారని చెప్పవచ్చు. అంతేకాదు విపరీతమైన లైకులు, షేర్లు కూడా వస్తున్నాయి.మదోన్నా సెబాస్టియన్ మలయాళంలో వచ్చిన ప్రేమమ్ సినిమా ద్వారా తొలిసారి ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాతోనే తన అందంతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. ఈ సినిమా తీసుకొచ్చిన క్రేజ్ తో తెలుగు, తమిళ్ భాషలలో కూడా అవకాశాలు అందుకుంది. 1992 అక్టోబర్ ఒకటో తేదీన కేరళలోని కన్నూర్ లో చెరుపూజాలోని బేబీసిడి దేవాసియా , శైలా బేబీసిడి దంపతులకు జన్మించింది.. సెయింట్ పీటర్స్ సీనియర్ సెకండరీ స్కూల్, కడాయిరప్పలో ఉన్నత చదువులు పూర్తి చేసింది. START కోజికోడ్ లో ఒక ఏడాది పాటు మాస్టర్ ట్రైనింగ్ కోర్స్ పూర్తి చేసిన ఈమె బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ లో పట్టభద్రురాలు అయింది.మలయాళంలో విడుదలైన ప్రేమమ్ సినిమాను తెలుగులో కూడా విడుదల చేయడంతో ఆ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్ సినిమాలో కూడా నటించింది. ఎక్కువగా తమిళ్, మలయాళం చిత్రాలలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. సినిమాలలోనే కాదు వెబ్ సిరీస్ లలో కూడా నటించి మెప్పించింది. ప్రస్తుతం ఈమె సినిమాల విషయానికొస్తే.. హార్టిన్ చిత్రంతోపాటు లోకేష్ కనగరాజు దర్శకత్వం వహిస్తున్న బెంజ్ సినిమాలో కూడా నటిస్తోంది. అంతేకాదు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా వస్తున్న స్పిరిట్ సినిమాలో కూడా కీలకపాత్ర పోషిస్తుంది అంటూ వార్తలు వినిపిస్తున్నాయి.



## 26న బెల్లంపల్లిలో

# మెగా జాబ్ మేళా

### 5000 మందికి ఏర్పాట్లు

### క్యూ ఆర్ కోడ్ స్కాన్ ద్వారా నమోదు చేసుకోవాలి

### సద్వినియోగం చేసుకోవాలి

### బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, సింగరేణి సీఎండీ బలరాం నాయక్

**మంచిర్యాల, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ గ్రౌండ్‌లో ఈ నెల 26న సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఇందు కోసం సింగరేణి అధికారులు ఓవైపు, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, కాంగ్రెస్ నాయకులు మరోవైపు భారీగా ప్రచారం చేస్తున్నారు. నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. ఇందులో భాగంగా జాబ్ మేళాకు సంబంధించిన ప్రచార పోస్ట ర్‌ను సింగరేణి భవన్‌లో సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్‌తో కలిసి బెల్లంపల్లి ఎమ్మెల్యేగడ్డం వినోద్‌లు ఆవిష్కరించారు. జాబ్ మేళా కోసం ఏఎంసి గ్రౌండ్ తో పాటు చిల్డ్ర న్స్ పార్కులో కూడా అభ్యర్థులకు సౌకర్యా లు ఏర్పాటు చేస్తున్నారు. మెగా జాబ్ మేళా కు సంబంధించిన గోడ ప్రతులను సింగరేణి సిబ్బందితో అంటిస్తూ ప్రచారం చేస్తున్నారు.

**క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి పేరు నమోదు చేసుకోవాలి**
సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళాలో పాల్గొనదలిచిన నిరుద్యోగ యువత పోస్టర్‌లో ఉన్న క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి పేరు నమోదు చేసుకోవలసి ఉంటుంది. నిరుద్యోగులు తమకు గల విద్యార్హతలకు సంబంధించిన ఉద్యోగాలను ఎంచుకునే అవకాశం కల్పిస్తున్నారు. గతంలో సింగరేణి ఆధ్వర్యంలో రామగుండం, వైరా, మధిర, భూపాలపల్లిల్లో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా సుమారు 12 వేల మందికి పైగా ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఏడవ తరగతి నుంచి మొదలు ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ చదివిన నిరుద్యోగ అభ్యర్థులకు ఇదొక సువర్ణ అవకాశం. ఐటీ, నాన్ ఐటి, మ్యానుఫ్యాక్చర్, సర్వీస్ సెక్టార్, ఫార్మాలతో పాటు వివిధ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు.

**నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి :ఎమ్మెల్యే వినోద్**
బెల్లంపల్లి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ప్రజా ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా బెల్లంపల్లిలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నాం. ఈ మేళాకు సుమారు 80కి పైగా ప్రైవేటు కంపెనీలతో 5000 మందికిపైగా అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ మేళా జరుగుతుందన్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు మందమర్రి సింగరేణి ఏరియా జీఎం రాధాకృష్ణతో కలిసి చేస్తున్నాం.



# అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి







**మంచిర్యాల, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి వివరాలు, పారిశుధ్య నిర్వహణ అంశాలను మున్సిపల్ కమిషనర్ రాజు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా వార్డులలోని ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు. ప్రతి ఇంటికి ఎలాంటి అంతరాయం లేకుండా త్రాగునీరు సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నర్సరీలలో నాటేందుకు అవసరమైన మొక్కలను అభివృద్ధి చేయాలని, మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రెండు పడకగదుల ఇండ్ల పథకంలో భాగంగా నిర్మించిన భవనాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న నీటి ట్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం మందమర్రి మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమిషనర్ రాజలింగుతో కలిసి అభివృద్ధి పనుల పురోగతి, పారిశుధ్యం, నర్సరీల నిర్వహణ, త్రాగునీటి సరఫరా, రెండు పడక గదుల ఇండ్ల పథకం నిర్వహణపై సమీక్షించారు. మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


### బోధన అధ్యయనానికి విదేశీ పర్యటనకు జిల్లా నుంచి

# ముగ్గురు ఉపాధ్యాయుల ఎంపిక

**మంచిర్యాల, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
విద్యాబోధన విధానాలను అధ్యయనం చేసేందుకు ఉపాధ్యాయులు విదేశాలకు వెళ్లనున్నారు. జిల్లా నుంచి ముగ్గురు 'ఇంటర్నేషనల్ ఎక్స్పోజర్ అండ్ విజిట్ ఎడ్యుకేషన్ ఎక్స్ఛేంజ్ ఫర్ టీచర్స్'కు ఎంపికయ్యారు. ప్రధానోపాధ్యాయుల కేటగిరిలో ఇద్దరు, స్కూల్ అసిస్టెంట్ తత్సమాన కేటగిరిలో 10మంది, ఎస్జీటీ కేటగిరిలో ఐదు గురు దరఖాస్తు చేసుకున్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ నేతృత్వంలో డీఈవో యాదయ్య పర్యవేక్షణలో జిల్లా సైన్స్ అధికారి, సెక్టోరల్ అధికారి బృందం ఇందుకోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించింది. పదేళ్ల బోధన అనుభవం, 55ఏళ్ల లోపున్న టీచర్ల దరఖాస్తులను పరిశీలించి వ్యక్తిగత ఇంటర్వ్యూల ఆధారంగా ముగ్గురిని ఎంపిక చేశారు. ఇందులో జైపూర్ మండలం ఇందారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పీజీ హెచ్ఎం శ్రీనివాస్, జన్నారం మండలం కిష్టాపూర్ పాఠశాలకు చెందిన స్కూల్ అసిస్టెంట్ కమలాకర్, అక్కిపెల్లిగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఎస్జీటీ జాజుల శ్రీనివాస్ ఉన్నారు. జాబితా రాష్ట్ర కార్యాలయానికి పంపించినట్లు డీఈవో తెలిపారు.

# రేణుకా ఎల్లమ్మ ఆలయంలో నేటి నుంచి శిఖర ప్రతిష్టాపన





**దిలావర్‌పూర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
మండలకేంద్రమైన దిలావర్‌పూర్‌లోని ప్రాచీన ప్రాశస్త్యం కలిగిన శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద ఈనెల 25 నుంచి శనివారం నుంచి ఆది వారం వరకు ప్రతిష్ఠాపన మహొత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ, దిలావర్పూర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఇటీవల సంప్రదాయాలు పాటిస్తూ పాతఆలయాన్ని ఆధు నీకరించారు. ఈనేపథ్యంలోనే పంచలోహ శ్రీ రేణుకా ఎల్లమ్మ సహిత కాలభైరవ ఆలయ శిఖర ప్రతి స్ఠాపన నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకుడు నరేశ్ శర్మ వెల్లడించారు. అచ్చలాపురానికి చెందిన మహా దేవ వేద పాఠశాల అధ్యాపకుడు బ్రహ్మశ్రీ ముద్దు ధీరజ్ శర్మ ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. హెూమాలు, పూజలు.. శనివారం ఉదయం మంగళవాయిద్య వేద స్వస్థి వచనములతో మహా గణపతి పూజ, పుణ్యహవచనము, పంచగవ్య ప్రాశణము, రుత్విక వర్ణనము, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, నవ గ్రహ, వాస్తుయోగిని, క్షేత్రపాల, సర్వతోభద్రమం డప, దేవతాస్థాపన పూజలు, హెూమాలు, చండీహెూ మం, జలాదివాసం, ధాన్య దివాసం, పుష్పాది సం, ఫలాదివాసం, శయ్యాధివాసములు, హారతి, మంత్రపుష్పం, చతుర్వేద సేవలు, తీర్థప్రసాదల వితరణ ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 26న ఆదివారం ఉదయం ప్రాతఃకాల పూజ గర్తన్యస, భీజన్యాసర దాతున్యాస, రత్న్యాపూజలు, రుద్రహెూమం, మూల మంత్రహెూ మాలు, ఉదయం 11 గంటలకు విగ్రహ, శిఖర ప్రతిష్టాపన, శాంతిపౌష్టిక హెూమం, జయాదులు, బలి ప్రధానం , పూర్ణాహుతి, కుంభాబిషేకం, పూజ, హారతి మం త్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్లు పేర్కొన్నారు. శని ఆదివారాల్లో ఆలయ ప్రాంగణంలో బలులు, మద్యం మాంసంతో కూడిన వంటలు నిషేధించినట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తామన్నారు. సోమవారం నుంచి భక్తులు యథావిధిగా మొక్కులు తీర్చుకోవచ్చని ఆలయ కమిటీ కమిటీ స్పష్టం చేసింది.



### గోండి భాషలోకి సుందరకాండ

# (సోభత ఖడి) అనువాదం

**ఆదిలాబాద్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
మావల మండలం వాఘాపూర్ గ్రామానికి చెందిన తొడసం కైలాస్ ఇంద్రవెల్లి మండలంలోని గౌరాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. అయితే సుందర కాండను గోండి భాషలో "సోభత ఖడి"ని పాటల రూపంలో కేవలం నలభై అయిదు రోజులు మాత్రమే రచించి రికార్డు సృష్టించారు. ఈ సుందరకాండ కావ్యంలో ఉన్న సంస్కృత పదాలను గ్రాంథిక పదాలను అర్థం చేసుకోవడానికి "శబ్ద రత్నావళి" అనే డిక్షణరీ, గూగుల్ సహాయంతో పదాలను అర్థం చేసుకుని గోండి భాషలో అనువదించానని తెలిపారు. అయితే గిరిజనులకు, రామాయణం, మహాభారతం అందించాలని ఉద్దేశ్యంతో గొండి భాషలోకి అనువాదిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా ఇంతకు ముందు మహాభారతాన్ని గొంది భాషలోకి అనువధించారు. ఈ నెల 26 న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారు.

### మధ్యాహ్నా భోజనం

# బియ్యంలో పురుగులు

**కౌటాల, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
కౌటాల మండలం గురుడుపేట ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యా ర్థులకు మధ్యాహ్నం భోజనంలో పురుగులు వచ్చాయి. మధ్యాహ్న భోజన బియ్యంలో పురుగులతో పాటు, వెంట్రుకలు తుప్పుపట్టిన బియ్యం ఉండడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పురుగుల బియ్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# సోయా కొనుగోలు చేయాలని రాస్తారోకో

**ఇచ్చోడ, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

సోయాబీన్ పంటను వెంటనే కొనాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతు స్వరాజ్య వేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఇచ్చోడలోని వ్యవసాయ మారెట్ యార్డు ఎదుట రోడ్డుపై రైతులతో కలిసి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్ట్, సెప్టెంబర్‌లో కురిసిన అతి భారీ వర్షాలకు పత్తి, సోయాబీన్, మొకజొన్న పంటలు దెబ్బతిన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.10 వేల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకూ ఒక రైతుకూ ఇవ్వలేదన్నారు. ఈ సంవత్స రం సోయాబీన్ పంట సాగు చేసిన రైతుల్లో 8 మంది అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. సోయాబీన్ పంటకు మద్దతు ధర రూ.5328 ఉంటే ఇదే పంటని ప్రైవేట్ మారెట్ వ్యాపారులు క్వింటాలుకు రూ.4100కు కొని రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, నాఫెడ్, మార్‌ఫెడ్ అధికారులు చొరవ చూపి కొనాలన్నారు. ఈ నిరసనలో రైతులు కే.సంజీవ్, రవీందర్ సింగ్, రాజారెడ్డి,



మారుతి, గంగాధర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సోయాబీన్ పంటను వెంటనే కొనాలని జైనథ్ మండల మాజీ ఎంపీపీ మార్సెట్టి గోవర్ధన్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గణేశ్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జైనథ్‌లోని మార్కెట్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతికి వచ్చిన పంట అకాల వర్షాలతో తడిసిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ గొడం నగేశ్, కేంద్ర ప్రభుత్వం సోయాబీన్‌ను మద్దతు ధరకు కొనుగోలు చేస్తామన్న మాట కాగితాలకే పరిమితమైందన్నారు. మద్దతు ధర కంటే తక్కువ రేటుకు దళారులు కొనడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు నిండా మునుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పంటను కొనకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కిసాన్ యా ప్ ద్వారా కొనుగోలు విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మార్కెట్ అధికారులకు అందజేశారు.



### గుర్తుతెలియని వాహనం ఢీకొని
## యువకుడికి గాయాలు

**భీంపూర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

భీంపూర్ మండలంలోని పిప్పల్ కోటి గ్రామానికి చెందిన శ్రీరామోజీవార్ అనిల్ శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదంలో గాయాల పాలయ్యాడు. ఆదిలాబాద్ నుంచి గ్రామానికి వెళ్లే క్రమంలో ఘోట్కూరి సమీపంలోని మార్గమధ్యంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి గాయాల పాలైనట్లు స్థానికులు తెలిపారు. తీవ్ర గాయాల పాలైన ఆయన్ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు.

## రెండు బైక్‌లు ఢీ.. ఒకరు మృతి



**ఉట్నూర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

మండలంలోని యేంద గ్రామం వద్ద గురువారం రాత్రి రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. ఏఎస్సై రామయ్య తెలిపిన వివరాల ప్రకారం జైనూర్ మండలం జంగావ్ గ్రామానికి చెందిన జాక్వాడ్ కొండిబా(48) ఆదిలాబాద్ రిమ్స్‌లో చికిత్స పొందుతున్న తన తండ్రిని చూసి సాయంత్రం ఇంటికి తిరిగొస్తున్నాడు. ఆదిలాబాద్‌కు చెందిన షేక్ అబ్రార్, షేక్ సోషియాన్లు ఉట్నూర్ నుంచి ఆదిలాబాద్‌కు ద్విచక్ర వాహనంపై అతివేగంగా వస్తున్న క్రమంలో యేంద గ్రామం వద్ద రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. దీంతో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. కొండిబా తీవ్రంగా గాయపడటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించే క్రమంలో మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి తమ్ముడు జక్వాడ్ నగేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై పేర్కొన్నారు.

## అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

**ఉట్నూర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**



అప్పుల బాధతో పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిన ఘటన ఉట్నూర్ మండలంలో చోటు చేసుకుంది. ఏఎస్సై రామయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తగూడ గ్రామానికి చెందిన అజ్మీర రవి (39) కూలీ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రెండేళ్ల క్రితం ఉపాధి కోసం రూ.2.50 లక్షల అప్పు చేసి దుబాయి వెళ్లాడు. అక్కడ కూడా పని సరిగా దొరక్క రెండు నెలల క్రితం తిరిగొచ్చాడు. చేసిన అప్పులు తీర్చ లేక నిత్యం మనస్తాపం చెందేవాడు. ఈనెల 20న సోమవారం పంట చేనుకు వెళ్లి పురుగుల మందుతాగి అక్కడే పడిపోయాడు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ దొరక లేదు. ఉదయం చేనుకు వెళ్లిన వారు పడిపోయిన రవిని గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి ఆసుపత్రికి తరలించారు. రిమ్స్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య అజ్మీర సవితబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై పేర్కొన్నారు.

# దుండగులను కఠినంగా శిక్షించాలి

**ఇచ్చోడ, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

గోసంరక్షకుడు సోనూ సింగ్‌పై కాల్పులు జరిపిన దుండగులను కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానందం డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. మూడు రోజుల కిత్రం వాహనాల్లో గోవులను తరలిస్తుండగా గోసంరక్షుడు సోనూసింగ్ అడ్డుకోవడంతో ఆయనపై కాల్పులు జరిపినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఒకవర్గం రెచ్చిపోతున్న కాంగ్రెస్ పట్టనట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లా మీదుగా హైదరాబాద్‌కు గోవులను తర



లిస్తున్నా.. పోలీసులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు ఆడే మానాజీ, మాధవ్ అమ్టే, బాబారావు, భీంరెడ్డి, చంద్రశేఖర్, రమేశ్, పాల్గొన్నారు.

# మ్యారేజ్ బ్యూరో పేరిట మోసం : రూ. 8లక్షలు కాజేసిన మహిళ

**ఆదిలాబాద్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో రోజురోజుకు సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయి. జిల్లా కేంద్రంలోని అశోక్‌రోడ్ ప్రాంతంలో నివసించే మల్యాల లక్ష్మి కాంత్ సైబర్ మోసానికి గురయ్యాడు. బాధితుడి వివరాల ప్రకారం.. జ్యువెలరీ షాప్‌లో పనిచేసే లక్ష్మికాంత్, యూట్యూబ్‌లో మ్యారేజ్ బ్యూరోను పరిశీలించగా బోకే గణేశ్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. ఆయన హైదరాబాద్‌కు చెందిన మహిళ కృష్ణవేణిని లక్ష్మికాంతు పరిచయం చేశాడు. ఆమె తనకు బంగారం షాపు ఉందని, షాపును చూసుకునే వ్యక్తి కావాలని, అదేవిధంగా రూ.5 కోట్ల ఆస్తి ఉందని నమ్మించింది. బంగారు నగలు లాకర్‌లో ఉన్నాయని చెప్పింది. తన ఆరోగ్యం బాగోలేదని, వైద్యం కోసం డబ్బులు ఇవ్వాలని చెప్పగా, బాధితుడు విడతల వారీగా రూ. 8లక్షలు ఆన్‌లైన్ ద్వారా పంపించాడు. ఇటీవల ఆమె తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా, డబ్బులు ఇవ్వనని, ఎవరికైనా చెప్పుకొమ్మని తెలుపడంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు లక్ష్మికాంత్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేశాడు. కాగా ఎస్సై రమ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తండ్రి మందలించాడని ఆత్మహత్య

**లక్ష్మణచాంద, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**



మద్యం అలవాటు మంచిది కాదని, తాగొద్దని తండ్రి మందలించడంతో ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేయగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని చింతల్చాంద గ్రామానికి చెందిన మద్దెల సుధీర్ కుమార్ (26) గత కొన్ని రోజులుగా మద్యా నికి బానిసగా మారి తరుచూ కుటుంబ సభ్యులతో గొడవ పడేవాడు. ఈ నెల 22న మద్యం తాగొద్దని తండ్రి ఎర్రన్న మందలించడంతో క్షణికావేశంలో తమ తోటలోకి వెళ్లి పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నిర్మల్‌కు, అక్కడి నుంచి నిజామాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. ఎర్రన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## ఫోన్ చేస్తే వస్తాడు.. పాములు పట్టేస్తాడు..!

**కుభీర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

పాము కనిపిస్తే ఏం చేస్తాం? భయపడి పారిపోతాం. ప్రాణానికి ప్రమాదమని భావిస్తే ఏకంగా చంపేస్తాం. కానీ ఆయన వేల సర్పాలకు రక్షకుడయ్యాడు..! అతనే కాత్రే రాందాస్. మండలంలోని పల్సి గ్రామానికి చెందిన కాత్రే రాందాస్ క్షణాల్లో పాములను పట్టేస్తాడనే పేరుంది. ఐదేళ్లలో సుమారు వెయ్యి పాములను పట్టు కొని అడవిలో వదిలిపెట్టినట్లు చెప్పుకొచ్చాడు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలెవరైనా ఎవరైనా పాము వచ్చిందని ఫోన్ చేస్తే వెంటనే అక్కడ వాలిపోతాడు. శుక్రవారం ఉదయం పిర్పెల్లి గ్రామంలోని ఓ ఇంట్లో బీరువా పక్కన ఉన్న నాగుపామును పట్టుకున్నాడు. దానిని మొదట సంచిలో తర్వాత డబ్బాలో బంధించి అడవిలో వదిలివేశాడు.





### విద్యారంగ సమస్యల
## పరిష్కారానికి కృషి

**ఆదిలాబాద్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆదిలాబాద్ నియోజకవర్గ కన్వీనర్‌గా సతీష్‌ను నియమిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ శుక్రవారం తెలియజేశారు. సతీష్ మాట్లాడుతూ.. జిల్లాలోని విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## మైనింగ్ ఏడీపై చర్యలు తీసుకోవాలి

**మంచిర్యాల, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**



దండేపల్లి మండలం అందుగులపేట శివారు సర్వే నెంబర్ 9లోని గుట్టపై జరుగుతున్న అక్రమ త్రవ్వకాలపై ఆర్టీఐ ద్వారా తప్పుడు సమాచారం ఇచ్చిన మైనింగ్ ఏడీపై చర్యలు తీసుకోవాలని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు కోరారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ వెంచర్లకు మట్టి అమ్మడానికి సహరికరిస్తున్నారని తెలిపారు.

## వ్యవసాయ మోటార్ చోరీ

**మామడ, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పొన్కల్ గ్రామ శివారులో కోరిపెల్లి సుధాకర్ రెడ్డి అనే రైతు చేనులోని 5 హెచ్‌పి మోటర్ చోరీకి గురైంది. పసుపు పంటకు మోటార్ సహాయంతో గురువారం నీటిని అందించారు. శుక్రవారం ఉదయం వచ్చి చూసేసరికి మోటర్ లేకపోవడంతో ఆందో ళనకు గురయ్యారు. ఇటీవల గోనుగుప్పుల ఎర్రన్న మోటార్ వైరును గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారు. ఇప్పటివరకు కోతులు పందుల బెడ దలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ఇప్పుడు మోటర్లు, వైర్లను దొంగలిస్తుండడంతో పవాపోయారులో ఉండే పరిస్థితి నెలకొంటుంది. మోటార్ విలువ సుమారు 30 వేల వరకు ఉంటుందని రైతు వాపోయారు.

# అవసరంలేని మందులు.. అర్హతలేని వైద్యం..!




- గ్రామాల్లో ఆర్ఎంపీల ఇష్టారాజ్యం ■ అశాస్త్రీయ వైద్యంతో ప్రాణాలు హరీ
- గ్రామాల్లో డాక్టర్లుగా చెలామణి అవుతున్న పీఎంపీలు, ఆర్ఎంపీలు
- ధనార్జనే ధ్యేయంగా రోగుల ప్రాణాలతో చెలగాటం
- రోగులకు ఎక్కువ డోసు మందులిస్తూ ప్రాణాలను హరిస్తున్న వైనం
- ధనార్జనే ధ్యేయంగా విచ్చల విడిగా యాంటి బయాటిక్స్, స్టెరాయిడ్స్
- ఉమ్మడి జిల్లాలో ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు వైద్యులు
- అడ్డగోలుగా ఆసుపత్రులకు అనుమతులు జారీ
- వ్యాపార కేంద్రాలుగా మారిన ఆర్ఎంపీ డాక్టర్ల వైద్యశాలలు

**ఉమ్మడి జిల్లాలో వైద్యం విచ్చలవిడిగా మారింది. అర్హతలు లేకున్నా వైద్య చికిత్సలు చేయడం ఇక్కడ పరిపాటిగా మారింది. తెలిసీ తెలియని వైద్యం చేస్తూ స్థానిక డాక్టర్లు రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం అనుమానాలకు దారి తీస్తోంది. ఎంబీబీఎస్ అర్హతలతో ఏకంగా మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులు నడిపేవారు కొందరైతే...తాను చదువుకున్న డిగ్రీని కాదని, మరో విభాగంలో చికిత్స అందిస్తున్న వారు మరికొందరు ఉన్నారు. ఆర్ఎంపీలు, పీఎంపీలు మోతాదుకు మించి రోగులకు మందులు ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. రోగి త్వరగా కోలుకోవడానికి చికిత్స పద్ధతులకు విరుద్ధంగా ఓవర్ డోస్ ఇస్తున్నారు.. యాంటీబయాటిక్స్‌తో పాట ఏకంగా స్టెరాయిడ్స్ ఇస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో మూత్ర పిండాలు, ఊపిరితిత్తుల సమస్యలు ఎదురవుతున్నాయని, ఇటీవల కాలంలో ఈ తరహా వ్యాధి గ్రస్థుల సంఖ్య పెరుగుతున్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు.. ఈ వ్యవహారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.. ప్రాథమిక చికిత్స కేంద్రాలుగా ఉండాల్సిన చోట బెడ్లు, మెడికల్ ల్యాబ్‌లతో పాటు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసుకొని గ్రామీణ ప్రాంతాల్లో వారి వ్యాపారాన్ని మూడు పూవులు.. ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.**

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

పల్లె ప్రజల అమాయకత్వాన్ని ఆర్ఎంపీలు ఆసరాగా తీసుకుంటున్నారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సిన ఆర్ఎంపీ, పీఎంపీలు అలోపతి వైద్యం చదివిన ఎంబీబీఎస్ వైద్యుల కన్నా ఎక్కువగా వైద్యం చేసేస్తున్నారు. ఇలా చేయడం నేరమని తెలిసినప్పటికీ.. ఏమవుతుందిలే అనే ధీమాతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వీరి ఆగడాలను కట్టడి చేయాల్సిన ఆరోగ్య శాఖ చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణంగా గ్రామాల్లో జ్వరం, దగ్గు వస్తే స్థానికంగా ఉండే ఆర్ఎంపీలు, పీఎంపీలను ఆశ్రయిస్తుంటారు. కానీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీలు, పీఎంపీల దగ్గర ఎంబీబీఎస్ వైద్యుల కన్నా ఎక్కువగా పేషెంట్లు కనిపిస్తుంటారు.

### వరుస మరణాలతో కలకలం..?

తూర్పు మంచిర్యాల జిల్లాలో ఆర్ఎంపీ వైద్యుల అశాస్త్రీయ వైద్యం వల్ల ఇద్దరు మరణించారనే ప్రచారం జరుగుతోంది. లక్షెట్టిపేటలో పది రోజుల క్రితం ఓ యువకుడు జ్వరం వచ్చిందని ఆర్ఎంపీ దగ్గరకు వెళితే ఇంజక్షన్ ఇవ్వగా.. అది వికటించడంతో బ్రెయిన్ డెడ్ అయ్యింది. దీంతో మంచిర్యాల, హైదరాబాద్‌లో చికిత్స తీసుకుని పరిస్థితి విషమించి వారం క్రితం చనిపోయాడు. ప్రస్తుతం అదే తరహాలో నస్పూర్‌లో ఓ పీఎంపీ వైద్యం వికటించి ఓ వివాహిత ప్రాణాలు కోల్పోయింది. బాధిత కుటుంబం, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీలోని నాగార్జున కాలనీకి చెందిన ఓ యువతి రెండు రోజులుగా జ్వరం రావడంతో స్థానికంగా ఉండే ఓ పీఎంపీ వద్దకు వెళ్లినట్లు చెబుతున్నారు.

సదరు పీఎంపీ పీసీఎం



- గ్రామాల్లో ఆర్ఎంపీల ఇష్టారాజ్యం.. ■ అశాస్త్రీయ వైద్యంతో ప్రాణాలు హరీ!
- గ్రామాల్లో డాక్టర్లుగా చెలామణి అవుతున్న పీఎంపీలు, ఆర్ఎంపీలు..
- ధనార్జనే ధ్యేయంగా ప్రాణాలతో చెలగాటం ■ ఎక్కువ డోసు మందులిస్తూ ప్రాణాలను హరిస్తున్న వైనం
- ఉమ్మడి జిల్లాలో ధనార్జనే ధ్యేయంగా విచ్చల విడిగా యాంటి బయాటిక్స్, స్టెరాయిడ్స్
- జిల్లాలో విచ్చలవిడిగా వైద్య సేవలు ■ ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు వైద్యులు
- అడ్డగోలుగా ఆసుపత్రులకు అనుమతులు జారీ ■ వ్యాపార కేంద్రాలుగా మారిన ఆర్ఎంపీ డాక్టర్ల వైద్యశాలలు



(పారసిటమల్) ఇంజక్షన్ వేయడంతో పాటు, మరో ఇంజక్షన్ వేయడంతో చలితో ఇబ్బంది పడింది. అంతలోనే వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురైంది. దీంతో ఆమె భర్త మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారని తెలిసింది. పరీక్షలు చేసిన వైద్యులు పరిస్థితి విషమించిందని కరీంనగర్ తీసుకెళ్లమని సూచించారు. అక్కడి వైద్యులు తాము వైద్యం చేయలేమని, హైదరాబాద్‌కు తీసుకెళ్లమని తెలిపారు. అక్కడ వైద్య పరీక్షలు చేయగా బ్రెయిన్ డెడ్ అయ్యిందని డాక్టర్లు వివాహిత కుటుంబ సభ్యులకు తెలిపారు. రెండు వరస ఘటనలతో ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. ఆర్ఎంపీ వైద్యులు ఇష్టారాజ్యంగా చేస్తున్న అశాస్త్రీయ వైద్యం కారణంగా ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సైతం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### పశ్చిమ జిల్లాలోనూ అడ్డగోలు దందా..

ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు పశ్చిమ ప్రాంతంలోని నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాల్లోనూ అడ్డగోలుగా ప్రాక్టీస్ చేస్తున్నారు. గ్రామాల్లో మామూలు జ్వరం వచ్చిన బాధితులకు వెంటనే ఫీవర్ ఇంజక్షన్‌తో పాటు పెయిన్ కిల్లర్ ఇంజక్షన్, మరో స్టెరాయిడ్ ఇంజక్షన్ ఇచ్చేస్తున్నారు. ఇది పూర్తిగా అశాస్త్రీయ విధానం అని తెలిసినప్పటికీ ఆర్ఎంపీ వైద్యులు ఇవేమీ పట్టించుకోకుండా వైద్యం చేస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లో నయం కావాల్సిన జ్వరం మరిన్ని సైడ్ ఎఫెక్ట్స్‌తో కొత్త రోగాలకు దారితీసి పట్టణ ప్రాంతాల్లోని ఆసుపత్రులకు తరలించే పరిస్థితులు తలెత్తుతున్నాయి. దీంతో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఏవైనా సంఘటనలు జరిగిన సమయంలో హడావిడి చేస్తున్న అధికారులు తరువా ఆ వ్యవహారంపై కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతో గ్రామాల్లో ఆర్ఎంపీల దందా అడ్డూఅదుపు లేకుండా పోతోంది.

### విచ్చలవిడిగా అనుమతులు...

రాష్ట్రంలో వైద్య విద్యలో ఎంబీబీఎస్‌తోపాటు ప్రత్యేక విభాగాల్లో పీజీ చేసిన వారికి ఆసుపత్రులు ఏర్పాటు చేసుకునేందుకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఆ ధ్రువీకరణ పత్రం ఉంటేనే వైద్య ఆరోగ్యశాఖ అనుమతులు ఇవ్వాలనే నిబంధన ఉంది. అంతేగాకుండా ప్రతి ఐదేళ్లకు ఒకసారి రిజిస్ట్రేషన్ అనుమతులను రెన్యూవల్ కూడా చేసుకోవలసి ఉంటుంది. అయితే ఇవేమీ పట్టని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రైవేటు ఆసుపత్రులకు విచ్చలవిడిగా అనుమతులు మంజూరు చేస్తోందన్న అపవాదు ఉంది. అర్హత సర్టిఫికేట్లను పూర్తిగా పరిశీలించకుండానే అనుమతులు మంజూరు కావడంతో కొందరు వైద్యులది ఆడిందే ఆటగా తయారైంది. ఇదే తరహాలో జిల్లా కేంద్రంలోని ఐబీ సమీపంలోగల ఓ ప్రముఖ వైద్యుడు నడుపుతున్న ఆసుపత్రికి వైద్య ఆరోగ్యశాఖ అనుమతులు జారీ చేసింది. అదికూడా సదరు వైద్యుడు చేసిన డిగ్రీ ఒకటైతే... మరో విభాగంలో చికిత్సకు అనుమతులు జారీ చేయడం కొసమెరుపు. ఆసుపత్రుల కేటాగిరీని బట్టి వివిధ రకాల ధరలు నిర్ణయించి, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. స్కానింగ్ సెంటర్లకు అనుమతులు జారీ చేసేందుకు వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఐబీ సమీపంలోగల అర్హతలేని వైద్యుడికి కూడా అనుమతులు మంజూరైనట్లు తెలుస్తోంది.

### జిల్లా కలెక్టర్ హెచ్చరించినా..

తూర్పు ప్రాంతానికి చెందిన ఒక జిల్లాలోని 100 మంది ప్రాక్టీషనర్స్ వెళ్లి అక్కడి కలెక్టర్‌ను కలిశారు. టీజీఎంసీ దాడుల గురించి చెప్పుకున్నారు. గ్రామాల్లో తాము లేకపోతే ఆరోగ్య సమస్యలు విపరీతంగా తలెత్తి ప్రజారోగ్యానికి ఆటంకం కలుగుతుందని వివరించే ప్రయత్నం చేశారు. అయితే, అర్హత లేని వారు వైద్యం చేయకూడదని కలెక్టర్ చెప్పగా.. తమకు సంవత్సరాల తరబడి అనుభవం ఉందని ఆర్ఎంపీ వైద్యులు చెప్పినట్లు సమాచారం. వెంటనే ఆ కలెక్టర్ తన కార్యాలయంలో పని చేస్తున్న ఓ ఆఫీస్ సబార్డినేట్‌ను పిలిచి మీ సర్వీస్ ఎంతో చెప్పండి అని కోరగా తనకు 30 ఏళ్ల అనుభవం ఉందని చెప్పినట్లు తెలిసింది. వెంటనే ఆ కలెక్టర్ ఆర్ఎంపీ వైద్యులతో మాట్లాడుతూ.. 30 ఏళ్ల అనుభవం ఉన్న ఆఫీస్ సబార్డినేట్ కలెక్టర్ కాలేదు కదా అని ముక్తసరిగా సమాధానం ఇవ్వడంతో ఆర్ఎంపీ వైద్యులు తెల్లముఖం వేసినట్లుగా చెబుతున్నారు. ఇలాంటి గట్టి హెచ్చరిక చేసినప్పటికీ ఉమ్మడి జిల్లాలోని ఆర్ఎంపీ, పీఎంపీ వైద్య విధానంలో మార్పు రాకపోవడంపై భిన్న రకాల అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో పాటు వీరికి కొంత మంది కార్పొరేట్ ఆస్పత్రుల యజమానులతో సంబంధాలు ఉండడం ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

# బతుకులు బుగ్గి

## ఏపీలోని కర్నూలులో ఘోర ప్రమాదం

- హైదరాబాద్ నుంచి ఇద్దరు డ్రైవర్లు సహా 41 మందితో బయల్దేరిన బస్సు
- బెంగళూరు వెళ్తుండగా బైక్ ఢీకొని బస్సులో మంటలు
- డోర్లు తెరవకుండా పరారైన ఇద్దరు డ్రైవర్లు
- అగ్నికీలల్లో 19 మంది ప్రయాణికులు సజీవ దహనం
- పలువురి గాయాలు.. వారిని ఆస్పత్రికి తరలించిన పోలీసులు
- డీఎన్ఏ పరీక్షల ఆధారంగా మృతదేహాల అప్పగింతకు చర్యలు



ప్రభాత సమాచారం, న్యూస్ డెస్క్

ఏపీలోని కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వేమూరి కావేరి ట్రావెల్స్ కు చెందిన బస్సు హైదరాబాద్‌లో శుక్రవారం రాత్రి ఇద్దరు డ్రైవర్లు సహా 43 మందితో బెంగళూరు బయల్దేరింది. జాతీయ రహదారి 44పై వెళ్తుండగా అర్ధరాత్రి 2– 3 గంటల ప్రాంతంలో చిన్నటేకూరు గ్రామం చేరుకోగానే బస్సును బైక్ ఢీకొట్టింది. బైకర్ కింద పడిపోగా, బైక్ బస్సు కిందకు దూసుకెళ్లింది. బైక్‌ను బస్సు 300 మీటర్ల వరకు లాక్కెళ్లింది. బైక్ ఈ క్రమంలో బస్సు ఆయిల్ ట్యాంకర్‌కు బలంగా తగిలింది. ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చి పెట్రోల్ లీక్ అయింది. దీంతో మంటలు చెలరేగి బస్సులో మంటలు చెలరేగాయి. అవి క్రమంగా బస్సంతటా వ్యాపించాయి. అప్పటికే గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకొని హాహాకారాలు చేస్తూ కొందరు బయటపడగా, పలువురు మంటల్లోనే చిక్కుకున్నారు. అగ్నికీలల్లో 19 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. 22 మంది ప్రయాణికులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. డ్రైవర్లలో ఒకరు పరారవగా, మరో డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. పోలీసులు, ఎస్‌డీఆర్ఎఫ్ హుటాహుటిన అక్కడికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారే. మృతుల కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించింది.



### - బస్సును ఢీకొట్టిన బైకర్ మృతి

అలాగే బస్సు ప్రమాదంలో బస్సును ఢీకొట్టిన బైకర్ సైతం మృతిచెందాడు. మృతుడిని కర్నూలు మండలం ప్రజానగర్‌కు చెందిన శివశంకర్‌గా నిర్ధారించారు. పెళ్లిచూపులు చూస్తున్న సమయంలో శివశంకర్ మృతిచెందడం ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది. శివశంకర్ అర్ధరాత్రి బైక్‌పై ఎందుకు జాతీయరహదారిపై వెళ్తున్నాడో తెలియదని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు.

### - వేగవంతంగా విచారణ

ప్రమాదం తర్వాత పోలీసులు రంగంలోకి దిగి పరారీలో ఉన్న డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. డ్రైవర్ ఇచ్చిన ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదానికి గల కారణాలను ఆరా తీస్తున్నారు. బస్సులోని మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా పూర్తిగా కాలిపోయాయి. డీఎన్ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేసేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రమాదంపై 16 బృందాలతో అన్ని కోణాల్లో పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నారు. డీఎన్ఏ పరీక్షల కోసం 10 ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయి. ప్రమాదానికి కారణాలు అన్వేషించేందుకు మరో నాలుగు బృందాలు, రసాయన విశ్లేషణ కోసం రెండు బృందాలు పనిచేస్తున్నాయి. ప్రమాదంపై కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ.. రోడ్డుపై పడి ఉన్న బైకును బస్సు ఢీ కొట్టినట్లు తాము అదుపులోకి తీసుకున్న డ్రైవర్ చెప్పాడని, అంతకుముందే రోడ్డు ప్రమాదంలో బైక్ పడిపోయి ఉండొచ్చని ఎస్పీ అభిప్రాయపడ్డారు. బైకు పైనుంచి బస్సు వెళ్లడంతో మంటలు చెలరేగాయని, ప్రమాదానికి గల కారాణాలపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతోందని తెలిపారు.

### 19 మంది మృతి: ఏపీ హోంమంత్రి అనిత

కర్నూలు జిల్లా బస్సు ప్రమాద ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఏపీ హోంమంత్రి అనిత ధ్రువీకరించారు. బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నారులతోపాటు గుర్తు తెలియని మరో వ్యక్తి ఉన్నట్లు చెప్పారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. ప్రమాదం నుంచి ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది బయటపడ్డారని, స్వల్ప గాయాలతో ఆస్పత్రుల్లో 12 మంది చికిత్స పొందుతున్నారని వివరించారు.

### - ప్రాణాలతో బయటపడిన వారు వీరే..

సత్యనారాయణ– సత్తుపల్లి, జైసూర్య– మియాపూర్, నవీన్‌కుమార్– హయత్‌నగర్, సరస్వతి హారిక– బెంగళూరు, నేలకుర్తి రమేశ్– నెల్లూరు, కటారి అశోక్– రంగారెడ్డి జిల్లా, ముసునూరి శ్రీహర్ష– నెల్లూరు, పూనుపట్టి కీర్తి– హైదరాబాద్, వేణుగోపాల్‌రెడ్డి– హిందూపురం, రామిరెడ్డి– ఈస్ట్ గోదావరి, డ్రైవర్ లక్ష్మయ్య, డ్రైవర్ శివనారాయణ. మృతుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు చొప్పున, ఒడిశా, బిహార్ నుంచి ఒక్కొక్కరు, తమిళనాడు, కర్ణాటక నుంచి ఇద్దరు చొప్పున ఉన్నారన స్పష్టం చేశారు. మరొకరి మృతదేహం గుర్తించాల్సి ఉందని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



### - డ్రైవర్ నిర్లక్ష్యంతోనేనా..

బస్సు ముందు భాగంలో మంటలు అంటుకోవడంతో పక్కకు ఆపిన డ్రైవర్, వాటిని ఆర్పేందుకు ప్రయత్నించాడు. అయితే ప్రమాదాన్ని తక్కువగా అంచనా వేసిన డ్రైవర్, ఫైర్ సేఫ్టీ సిలిండర్‌తో కాకుండా సాధారణ వాటర్ బబుల్‌తో మంటలు ఆర్పేందుకు యత్నించాడు. కానీ అప్పటికే పరిస్థితి చేయి దాటిపోవడంతో భయపడిన డ్రైవర్ వెంటనే తోటి డ్రైవర్‌ను లేపాడు. ఇద్దరు కలిసి ప్రయాణికులను అప్రమత్తం చేయాల్సింది పోయి అక్కడి నుంచి పారిపోయారు. పారిపోయేటప్పుడు కనీసం బస్సు డోర్లు కూడా తెరవలేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదంలో హైడ్రాలిక్ కేబుల్స్ తెగి పోవడంతో డోర్ తెరుచుకోలేక చాలామంది బస్సులో నుంచి బయటకు రాలేకపోయారని తెలిపారు. కొంతమంది మాత్రం అద్దాలు పగులకొట్టుకుని బయటకు దూకేశారని పేర్కొన్నారు. అదే బస్సు డ్రైవర్ డోర్ ఓపెన్ చేసి ఉంటే 80 శాతం వరకు ప్రాణ నష్టం తగ్గి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు.







# నాణ్యమైన పత్తికి మద్దతు ధర





- నాణ్యమైన పత్తి మద్దతు ధర రూ. 8,110
- నాణ్యమైన పత్తి తీసుకురావాలని కలెక్టర్ సూచన
- కపాస్ యాప్‌లో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు
- రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
- సీసీఐ కొనుగోళ్లను ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డులకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రైతులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా రైతులకు క్వింటాకు రూ. 8,110 కనీస మద్దతు ధరను నిర్ధారించిందని, కాగా ప్రైవేట్ మార్కెట్ ధర సుమారు రూ. 6,500గా ఉన్నదని తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కలెక్టర్ వివరించారు. రైతులు "కపాస్ కిసాన్ యాప్" ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మార్కెట్ యార్డుల్లో తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు, తూకం యంత్రాలు, కంట్రోల్ రూమ్ వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీ నుండి పూర్తి స్థాయిలో పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఇప్పటికే రైతు సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి సూచనలను సేకరించినట్లు తెలిపారు. రైతుల మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసి, ముందస్తుగా స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించినట్లు వివరించారు. జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం 4,31,042 ఎకరాలు కాగా ఉత్పత్తి 33,46,926 మెట్రిక్ టన్నులుగా ఉందని వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో 33 జిన్నింగ్ మిల్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడిందని, రైతులు ఏవైనా సందేహాలు, సమస్యల కోసం దానిని సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలదేవి, ఏడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, సీసీఐ బ్రాంచ్ మేనేజర్ పునీత్ రాటి, సెంటర్ ఇన్‌చార్జ్ ఎ. శరత్, చంద్రశేఖర్ రెడ్డి, ఏవో శక్తి పాత్రో, ఏఎం మార్కెటింగ్ (సీసీఐ) పూజ, దినేష్ బిస్త్ తదితర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ యాప్ ద్వారా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి

- నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని మొబైల్ యాప్ ద్వారా లబ్ధిదారులు స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ పథకం,మన బడి-మన నీరు,నర్సరీలు, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశంలో దిశ నిర్దేశం చేశారు. లబ్ధిదారులు యాప్ ద్వారా నిర్మాణ దశలను, పనుల పురోగతిని తామే నమోదు చేసుకోవడం ద్వారా పర్యవేక్షణ సులభతరం అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ



మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం, మన బడి -మన నీరు, నర్సరీలు, ఆది కర్మయోగి, వన మహోత్సవం తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పథకం అమలులో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పనుల పురోగతిని తరచుగా పరిశీలిస్తూ, ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాల న్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ట్రైనీ కలెక్టర్ సలోని చబ్రా, హౌసింగ్, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.






# ముమ్మరంగా పోలీసుల తనిఖీ

**కోటపల్లి, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
కోటపల్లి మండలం మావోయిస్టు అక్రమ కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా మావోయిస్టు పార్టీ భారత్ బంద్ కు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో రామగుండం కమీషనరేట్ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు తెలం గాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతలాలో చెన్నూర్ రూరల్ సీఐ బన్సిలాల్ ఎస్ ఐ రాజేందర్ తో కలసి విస్తృత తనిఖీలు చేపట్టారు. సరిహద్దు ప్రాంతాల వెంబడి ప్రాణహిత నది ఫెర్రీ పాయింట్స్ ను రహదారుల వెంబడి కల్వర్ట్స్ అదేవి ధంగా వాహనాల తనిఖీ ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, మాట్లా డుతూ గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచారిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు సరిహా ద్దు ప్రాంతాలలో ఏ ప్పటికి గట్టి నిగ ఉంటుందిఅని అన్నారు అయిన వెంట, కోటపల్లి, నీల్వాయి మరియు స్పెషల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, అక్టోబర్ 24 (ప్రభాత సమాచారం)**
పేదల సొంతింటి కల సాకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండలంలోని మారుతిగూడా గ్రామంతో పాటు ఎక్స్ రోడ్డు హనుమాన్ నగర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు రూ.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని తెలిపారు. గ్రామాల అభివృద్ధితో పాటు పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో నాణ్యత పాటించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు.

